# జనవాహిణి

ప్రచురణ, తెలంగాణ, | సంపుటి -08 | సంచిక -68 | గురువారం 28-12-2023 | పేజీలు -4. | వెల రూ.2/-





12నే గుంటూరు కారం రిలీజ్

## ఆరు గ్యారెంటీల అమలు కోసమే ప్రజాపాలన

- రేషన్ కార్డు లేకున్నా దరఖాస్తు చేసుకోవచ్చు
- ప్రజాపాలనపై అవగాహనలో మంత్రి ఉత్తమ్



వివరాలు 2లో

## 16వ రోజూ కొనసాగిన సమ్మె

- ఎమ్మెల్యేల ఇళ్ల ముట్టడికి యత్నం
- నినాదాలు చేస్తూ వినతిపత్రాల సమర్పణ
- పలుచోట్ల అరెస్ట్ చేసి అడ్డుకున్న పోలీసులు



వివరాలు 2లో

## అన్నిర్గంగాల రాణిస్తున్న మహిళలు

- క్రీడల్లో దూసుకుపోతున్న అడపులుల
- విమెన్స్ టోర్నీ ప్రారంభించిన మంత్రి రోజా




# గడీల పాలనను ప్రజల చెంతకు తెచ్చాం

- ప్రజల సమస్యలు అన్నీ పరిష్కరిస్తాం
- కొత్త రేషన్ కార్డులు లేని వారూ దరఖాస్తు చేసుకోవచ్చు
- అవసరమైన వారికి కార్డులూ ఇస్తాం
- మేడిగడ్డపై విచారణ సాగుతోంది
- అప్పులకుప్పను చేసి...ఖాళీ బిందెలు ఇచ్చారు
- లక్షకోట్లలో కెసిఆర్ నుంచి లక్ష రాబట్టాం
- అసెంబ్లీలో బావాబామ్మర్దులు తంటాలు పడ్డారు
- 22కొత్త క్రూజర్లు కొని దాచారు
- ఇలాంటివే కెసిఆర్ పెట్టిన ఆస్తులు
- ఏడాదిలోగా 2లక్షల ఉద్యోగ నియామకాలు చేపడతాం
- మీడియాతో సిఎం రేవంత్ రెడ్డి



- పార్లమెంట్ ఎన్నికల వేళ
- భారత్ న్యాయ యాత్రగా నామకరణం
- జనవరి 14 నుంచి మార్చి 20 వరకు కొనసాగింపు
- 14 రాష్ట్రాల్లో 6200 కిలోమీటర్ల యాత్ర
- మణిపూర్‌లో ప్రారంభం..ముంబైలో ముగింపు

- మిగతా 2లో పేజిలో

న్యూఢిల్లీ,డిసెంబ్27 జనవాహిణి న్యూస్.

పార్లమెంట్ ఎన్నికలు దూసుకు వస్తున్న వేళ.. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి యాత్ర చేపట్టనున్నారు. 'భారత్ న్యాయ' పేరిట ఈసారి యాత్ర నిర్వహించ నున్నారు. ఈశాన్య రాష్ట్రం మణిపూర్ నుంచి ప్రారంభించి పశ్చిమ తీరం వరకూ యాత్ర చేపట్టనున్నారు. జనవరి 14న యాత్ర ప్రారంభం కానుంది. మార్చి 20న ముంబైలో రాహుల్ యాత్ర ముగియనుంది. 14 రాష్ట్రాల్లో 85 జిల్లాల మీదుగా ఈ యాత్ర జరగనుంది. ఈ మేకు కాంగ్రెస్ షెడ్యూల్‌ను ఖారరు చేసింది. ఈసారి యాత్రను హైబ్రిడ్ మోడ్‌లో రాహుల్ గాంధీ నిర్వహించనున్నారు. బస్ ద్వారా, అక్కడక్కడా కాలినడకన రాహుల్ భారత్ న్యాయయాత్ర సాగనుంది. ఇది రాజకీయ యాత్ర కాదని.. రాజకీయ ప్రయోజనాలు ఆశించడం లేదని పార్టీ ప్రతినిధి కేసీ వేణుగోపాల్ తెలిపారు. వచ్చే ఏడాది జనవరి 14 నుంచి రాహుల్ గాంధీ రెండో దశ జోడో యాత్ర ప్రారంభించనున్నారు. ఈ సారి ఈ యాత్రకు 'భారత్ న్యాయ్ యాత్ర' అనే పేరు పెట్టారు. మణిపూర్ నుంచి ముంబయి వరకూ రాహుల్ పాదయాత్ర చేయనున్నారు. మొత్తం 14 రాష్ట్రాల్లోఈ యాత్ర కొనసాగనుంది. మార్చి 20న యాత్ర ముగియనుంది. 6,200 కిలోమీటర్ల మేర యాత్ర కొనసాగనుంది. మేరకు కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ అధికారిక ప్రకటన చేశారు. 'భారత్ జోడో

# రాహుల్ రెండో విడత యాత్ర



## జనసేనలో చేరిన వైకాపా ఎమ్మెల్సీ వంశీకృష్ణ



- మిగతా 2లో పేజిలో

- కార్పొరేటర్లతో సహా జనసేన పార్టీలో చేరిక
- వంశీ లాంటి నేతలు రాష్ట్రానికి అవసరమన్న పవన్

అమరావతి,డిసెంబర్27జనవాహిణి న్యూస్.

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ జనసేన పార్టీలో చేరారు. ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న కొద్దీ అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి వరుస షాక్‌లు తగులున్నాయి. అయితే తాను వైసీపీ ఎమ్మెల్సీగా ఉన్నందున అధికారికంగా కండువా కప్పించుకోలేదు. తన అనుచరులకు జనసేన కండువాలు కప్పించారు. తన వర్గానికి చెందిన కార్పొరేటర్లతో ఆయన జనసేన పార్టలో చేరిపోయారు.



## పూంచ్‌లో మరణించిన బాధిత కుటుంబాలకు రాజ్‌నాథ్ సింగ్ పరామర్శ

- జమ్మూకశ్మీర్‌లోని పూంచ్‌లో ఉగ్రదాడి
- ఎదురుకాల్పుల్లో నలుగురు జవాన్లు వీర మరణం
- ఆర్మీ దాడిలో మరణించిన బాధిత కుటుంబాలను కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్.. పమరార్శ
- జమ్ము కశ్మీర్ అధికారులు ఇంటర్నెట్ సేవలపై నిషేధం
- ఆర్మీ చీఫ్ జనరల్ మనోజ్ పాండే జమ్ములో పర్యటన



శ్రీనగర్: జనవాహిణి న్యూస్.

జమ్ముకశ్మీర్‌లో భద్రతా పరిస్థితులపై బుధవారం సమీక్షించిన కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్.. పూంచ్ జిల్లాలో ఇటీవల ఆర్మీ అధికారుల దాడిలో మరణించిన బాధిత కుటుంబాలను కలిశారు. ఈ సంఘటనపై దర్యాప్తు తర్వాత బాధ్యులపై చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఆర్మీ చీఫ్ జనరల్ మనోజ్ పాండే,

- మిగతా 2లో పేజిలో




## అభయహస్తం దరఖాస్తు.. లోగో విడుదల

- నేటినుంచే గ్రామాల్లో దరఖాస్తుల స్వీకరణ
- సచివాలయంలో విడుదల చేసిన సిఎం రేవంత్, మంత్రులు
- ఆరు గ్యారెంటీల అమలుకు కట్టుబడి ఉన్నామన్న సిఎం

# గడీల పాలనను ప్రజల చెంతకు తెచ్చాం



హైదరాబాద్,డిసెంబ్27గడీల మధ్య ప్రజలకు దూరంగా జరిగిన పాలనను గ్రామాలకు తీసుకువస్తున్నామని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రజావాణిలో సమస్య పరిష్కారం కాలేదని ఓ మహిళ మాజీ మంత్రి కేటీఆర్‌ను కలిసినట్లు తెలిసింది. బాధిత మహిళకు ఆయన లక్ష సాయం అందించారు. కేటీఆర్ దోచుకున్న లక్షకోట్ల రూపాయల్లో బాధితురాలికి లక్ష ఇచ్చారు. దోచుకున్న సొమ్ము మొత్తం ప్రజలకు చేరేలా చేస్తామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో 22 కొత్త కార్లు కొని దాచి పెట్టారని అన్నారు. మూడోసారి అధికారంలోకి వస్తే వాటిని వాడుదామనుకున్నారని చెప్పారు. కెసిఆర్ సంపద సృష్టి ఈ విధంగా ఉందన్నారు. ఐటీఐఆర్ ప్రాజెక్టు వెనక్కి పోతే కేంద్రాన్ని నిలదీయలేని వారు ఇవాళ విమర్శలు చేస్తున్నారని అన్నారు. రేషన్ కార్డుల జారీ నిరంతర పక్రియ అన్నారు. అలాగే తాము ఇచ్చిన హామీ మేరకు ఏడాదిలోగా 2లక్షల ఉద్యోగ ఖాళీలు భర్తీ చేస్తామని, నిరుద్యోగులు ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయి. టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్ లేకుండా పరీక్షల పక్రియ జరగదు. టీఎస్‌పీఎస్సీ సభ్యులు ఇప్పటికే రాజీనామాలు సమర్పించారు. గవర్నర్ నిర్ణయం తీసుకున్నాక కొత్త బోర్డును ఏర్పాటు చేసి ఛైర్మన్, సభ్యులను నియమిస్తాం. అనంతరం ఉద్యోగ నియామకాలు చేపడతాం. గ్రూప్– 2 పరీక్షలపై అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని అన్నారు.

మేడిగడ్డకు సంబంధించి న్యాయ విచారణ జరుగుతోంది. విచారణ తర్వాత ఎల్ అండ్ టీ, అధికారుల పాత్ర ఏమిటనేది తేలుతుంది. గత ప్రభుత్వ అవినీతిపై శ్వేతపత్రాలు విడుదల చేశాం.6.71లక్షల కోట్లు అప్పులు చేసి నిండా ముంచారు. పరిస్థితుల నుంచి తేరుకుని ముందుకు వెళ్లేందుకు కృషి చేస్తున్నాం. కేంద్రం నుంచి రావాల్సిన నిధులను రాబడతాం. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం విజయవంతమైంది. ఉచిత బస్సు ప్రయాణంతో ఆటో డ్రైవర్ల పరిస్థితిని ముందే ఊహించాం. ఆటో డ్రైవర్లకు ఆర్థిక సాయం అందజేసి ఆదుకుంటాం. నిధులు దుర్వినియోగం కాకుండా చూస్తే పథకాలకు ఉపయోగపడుతుందని రేవంత్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత చూస్తే.. ఖాళీ బిందలే ఉన్నాయి.. కేసీఆర్ అండ్ ఫ్యామిలీ మొత్తం ఊడ్చుకుని వెళ్లిందంటూ స్పష్టం చేశారు. మేం లంకె బిందెలు అని వస్తే.. ఖాళీ బిందెలు కనిపిస్తున్నాయని.. ఇప్పుడు అంతా సెట్ రైట్ చేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. అర్హులైన ప్రతి రైతుకు రైతు బంధు పథకం డబ్బులు జమ అవుతాయని స్పష్టం చేశారు. గతంలో నాలుగు నెలలపాటు వేస్తూ వచ్చారని.. గత ఏడాది డిసెంబర్ 28వ తేదీన మొదలుపెట్టారని.. ఇప్పుడు డిసెంబర్ 20వ తేదీ నుంచి నిధుల జమ చేస్తూ వస్తున్నట్లు వివరించారు. కేసీఆర్ ప్రభుత్వం.. అన్ని ఖాతాలను ఖాళీ చేసి వెళ్లాడని.. ఖజానా ఖాళీ చేసి వెళ్లాడని స్పష్టం చేశారు సీఎం రేవంత్ రెడ్డి. గత పదేళ్లలో ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో లేదని, ప్రజావాణిలో వచ్చిన 24 వేల ఫిర్యాదులే అందుకు ఉదాహరణ అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రజలు మోయలేని భారాన్ని గత పదేళ్లలో మోసారని అన్నారు. ఒకప్పుడు ప్రజలకు సమస్యలు ఉంటే ప్రభుత్వం దగ్గరకు వస్తే గడీలు అడ్డుగోడలుగా ఉండేవని, కానీ ఇప్పుడు ప్రభుత్వమే ప్రజల వద్దకు నడిచి వెళ్తోందన్నారు. ప్రజా పాలనలో ప్రజలకు తమ మీద మరింత విశ్వాసం కలుగుతుందన్నారు. గతంలోగడీల మధ్య పాలనా నడిచిందని.. ఇప్పుడు ప్రభుత్వమే ప్రజల కోసం వారి వద్దకు వెళ్తుందన్నారు. ఒకప్పుడు సచివాలయం అంటే ఏదో తెలియదని, సచివాలయం లోపల మీడియా సమావేశం ఉంటుందని ఎవరైనా ఊహించారా అని అడిగారు. ఇక మీదట సెక్రటేరియెట్‌లో మీడియా సెంటర్ ఉంటుందన్నారు. మంత్రులు, అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. గతంలో ఎల్ అండ్ టి కట్టిన భవనాలు ఇక్కడ ఉండేవని, ఈ భవనాలను ఏ ఆస్పత్రికో ఉపయోగించి, మరోచోట సచివాలయం కట్టివుంటే నిధులు ఆదా అయ్యేవని అన్నారు. ఇలా ఎందుకు కట్టారో తెలియంది కాదన్నారు.

కేటీఆర్ తన లక్ష కోట్ల దోపిడీలో లక్ష రూపాయలు సహాయం చేసేలా చేశామన్నారు. త్వరలో కూడా మరిన్నీ కూడా కక్కించే పరిస్థితి తీసుకువస్తామన్నారు. అసెంబ్లీ బావ బామర్థులు ఆరాటమే కనిపించిదని.. మేం అసెంబ్లీలో వాస్తవాలు చెప్పామన్నారు. ప్రజావాణి వందకు వంద శాతం పూర్తి అవుతుందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. సైనిక్ స్కూల్ ఎందుకు ఆగిందో బీఆర్ఎస్ వాళ్లే చెప్పాలన్నారు. కేసీఆర్ 22 ల్యాండ్ క్రూజర్లు కొని విజయవాడలో దాచిపెట్టారని ఆరోపించారు. మూడోసారి సీఎం అయ్యాక వాటిని వాడాలని అనుకున్నారని తెలిపారు. ఒక్కో ల్యాండ్ క్రూజర్ ధర రూ. 3 కోట్లు ఉంటుందన్నారు.

# రాహుల్ రెండోవిడత యాత్ర

(మొదటి పేజి తరువాయి)



యాత్రలో ఎదురైన అనుభవాల తో రెండోసారి రాహుల్ గాంధీ పాదయాత్రను ప్రారంభించనున్నారు. ఈ సారి యువత, మహిళలతో పాటు అన్ని వర్గాలతోనూ ఆయన మాట్లాడతారు. మొత్తం 6,200 కిలోమీటర్ల మేర ఈ యాత్ర కొనసాగనుంది. మణిపూర్, నాగాలాండ్, అసోం, మేఘాలయా, పశ్చిమ బెంగాల్, బిహార్, ఝార్ఖండ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, యూపీ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్ మీదుగా యాత్ర సాగుతుంది. చివరకు మహారాష్ట్రలో ముగుస్తుంది. ఈ సారి కాలినడకనే కాకుండా బస్‌లో యాత్ర కొనసాగుతుంది. తేడాది సెప్టెంబర్ 7వ తేదీన ఫస్ట్ ఫేజ్ జోడో యాత్ర కన్యాకుమారి నుంచి మొదలైంది. దాదాపు 12 రాష్ట్రాల మీదుగా 4 వేల కిలోమీటర్ల మేర సాగిన ఈ యాత్ర కశ్మీర్‌లో ముగిసింది. దాదాపు 136 రోజుల పాటు రాహుల్ గాంధీ ఈ యాత్ర చేశారు. అయితే...ఫస్ట్ ఫేజ్‌లో పూర్తిగా పాదయాత్ర చేశారు రాహుల్ గాంధీ. ఈ సారి మాత్రం హైబ్రిడ్ మోడ్‌లో సాగనుంది. అంటే...కొంత దూరం వరకూ నడక ద్వారా ఆ తరవాత వాహనాల్లో యాత్ర చేయనున్నారు.ఇటీవల జరిగిన 5 రాష్ట్రాల ఎన్నికల్లో మూడు రాష్ట్రాల్లో కాంగ్రెస్ డీలా పడింది. ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లో బీజేపీ అధికారంలోకి వచ్చింది. ఈ ఫలితాలతో కాంగ్రెస్ మరోసారి ఆత్మపరిశిలన లో పడింది. లోక్‌సభ ఎన్నికల్లో కచ్చితంగా పుంజుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో భాగంగానే రాహుల్ గాంధీ రెండోసారి జోడో యాత్ర నిర్వహించనున్నారు.

# 16వ రోజూ కొనసాగిన సమ్మె

విజయవాడ,డిసెంబర్27



అంగన్వాడీల సమ్మె 16వ రోజుకు చేరడంతో పాటు బుధవారం వారు ఎమమెల్యేల ఇల్ల ముట్టడికి యత్నించారు. మంగళవారం ప్రభుత్వం, అంగన్వాడీల సంఘాలకు జరిగిన చర్చల్లో రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతరాహితంగా వ్యవహరించింది. దీనికి నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేల ఇళ్లు ముట్టడి చేయాలని మూడు సంఘాల ఆధ్వర్యంలో నిర్ణయించారు. దీనిలో భాగంగా ఏలూరు ఎమ్మెల్యే ఆళ్ల నాని ఇంటి వద్ద ధర్నా నిర్వహించారు. దీంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు.

ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి నివాసం వద్ద అంగన్వాడీ కార్యకర్తల ధర్నా చేపట్టారు. గత 16 రోజులుగా ఆందోళన మరియు సమ్మె చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు బుధవారం రాయదుర్గంలో స్థానిక శాసనసభ్యులు ,రాష్ట్ర ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి నివాసం వద్ద గంటకు పైగా ధర్నా చేపట్టారు. ముందుగా పట్టణంలో ఏర్పాటు చేసిన దీక్ష శిబిరం నుండి రాయదుర్గం నియోజకవర్గం లోని ఐదు మండలాల అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లతో కలిసి ఆర్ అండ్ బి అతిథి గృహం నుండి కనేకల్ రోడ్డు మీదుగా ఎమ్మెల్యే ఇంటి వరకు ర్యాలీ చేపట్టి, అనంతరం ఎమ్మెల్యే ఇంటి ముందు గంటపాటు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ధర్నా అనంతరం ఎమ్మెల్యే అందుబాటులో లేకపోవడంతో డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యే పిఏ కి అందజేసారు .ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం బాల రంగయ్య ముఖ్య అతిథి గా హాజరయ్యారు. ఈ ధర్నాలో రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి వర్కర్ల పట్ల అనుసరిస్తున్నటువంటి నిర్లక్ష్యపు ధోరణిపై నాయకులు మాట్లాడారు. కనీసం మీరైనా నోరు విప్పి తమ సమస్యలపై ప్రస్తావించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు



ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు ఆందోళన కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించి, స్థానిక ఎమ్మెల్యే, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ ఇంటిని ముట్టడించారు.

# అభయహస్తం దరఖాస్తు..లోగో విడుదల

హైదరాబాద్,డిసెంబ్2 తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలుకు కృషి చేస్తోంది. అందులో భాగంగా బుధవారం ఉదయం సచివాలయంలో అభయ హస్తం కార్యక్రమం ప్రారంభమైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇతర మంత్రుల సమక్షంలో ఆరు గ్యారెంటీల దరఖాస్తు పత్రాన్ని విడుదల చేశారు. ప్రజాపాలన లోగోను సీఎం రేవంత్ ఆవిష్కరించారు. ప్రజాపాలన పేరుతో ఆరు గ్యారెంటీల ప్రొఫార్మాను రూపొందించారు. గురువారం28 వతేదీనుంచి ఆరు గ్యారెంటీల దరఖాస్తు స్వీకరణ మొదలుకానుంది. జనవరి 6 వరకు ఈ కార్యక్రమం కొనసాగనుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నిలబెట్టుకునేందుకు కృషి చేస్తోందని అన్నారు. సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రజాపాలన అభయహస్తం ఆరు గ్యారంటీల లోగో, పోస్టర్, దరఖాస్తు ఫారంను విడుదల చేసి ప్రజలకు భరోసా ఇచ్చారు. డిసెంబరు 28 నుంచి గ్రామాలు, పట్టణాలు, మున్సిపల్ వార్డుల్లో ఐదు పథకాలకు మహాలక్ష్మి, రైతుభరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత సంబంధించిన దరఖాస్తులను స్వీకరిస్తాం. ఎనిమిది పనిదినాల్లో గ్రామ సభల ద్వారా దరఖాస్తుల స్వీకరణ ఉంటుంది. జనవరి 7లోపు లబ్దిదారుల వివరాలు సేకరించేందుకు యత్నిస్తున్నాం. అర్హులైన లబ్దిదారులకు పథకాలు అందించాలని నిర్ణయించాం. ప్రభుత్వమే ప్రజల వద్దకు వెళ్లి న్యాయం చేసేందుకు యత్నిస్తుంది. ప్రతి మండలానికి తహసీల్దార్ బాధ్యత వహిస్తారు. ప్రతి అధికారి రోజూ రెండు గ్రామాలను సందర్శిస్తారు.

ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తోందని అన్నారు. ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అర్హులందరూ దరఖాస్తులు పెట్టుకోవాలని సూచించారు. ప్రతీ మండలంలో రెండు గ్రూపులుంటాయని.. ఒకటి..ఎండీవో..మరొకటి ఎమ్మార్వో అని చెప్పారు. గ్రామసభల్లో మహిళలకు, పురుషులకు సపరేట్ కౌంటర్లు ఉంటాయని తెలిపారు. గ్రామసభల్లో దరఖాస్తు పెట్టుకోలేని వాళ్లు తహసీల్దార్, పంచాయితీ ఆఫీసుల్లో దరఖాస్తులు పెట్టుకోవాలని తెలిపారు. ప్రజావాణిలో వేల దరఖాస్తులు వచ్చాయన్నారు.

# ఆరు గ్యారెంటీల అమలు కోసమే ప్రజాపాలన







కరీంనగర్,డిసెంబర్27: ఆరు గ్యారంటీలు ఎట్టి పరిస్థితుల్లోనూ అమలు చేయాలన్న లక్ష్యంతో ప్రజాపాలన నిర్వహిస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. డిసెంబర్ 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు గ్రామ పంచాయతీల్లో దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. కొత్త రేషన్ కార్డులపైనా నిర్ణయం తీసుకుంటామన్నారు. రేషన్ కార్డులు లేని వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, పారదర్శకంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధికారులకు ప్రజాపాలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్ చార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, నాలుగు జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు హాజరయ్యారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అన్ని ఎత్తిపోతల పథకాలపై దృష్టి పెడుతానని చెప్పారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. మేడిగడ్డలో జరిగిన అవకతవకలపై పరిశీలించేందుకు డిసెంబర్ 29వ తేదీన వెళ్తున్నామని తెలిపారు. 39 రూపాయలకు కిలో చొప్పున బియ్యం కొనుగోలు చేసి.. రూపాయికే అందిస్తున్నామన్నారు.

ఆ బియ్యం నాణ్యత మరింత పెరగాలని కోరుకుంటున్నామని చెప్పారు. రేషన్ బియ్యాన్ని రీసైకిలింగ్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సిద్దిపేటజిల్లాలోని హుస్నాబాద్‌లో ప్రజా పాలనపై నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ కార్యకర్తలకు మంత్రి పొన్నం ప్రభాకర్ దిశానిర్దేశం చేశారు. 28 నుంచి జనవరి 6 వరకు జరిగే ప్రజా పాలన విజయవంతం చేయాలని అన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రతీ కుటుంబానికి అందేలా దరఖాస్తు ఫారాలను ప్రభుత్వమే అందిస్తుందని చెప్పారు. అప్పులపై స్వేద పత్రం విడుదల చేసిన బీఆర్ఎస్ నాయకులు, ముందు కల్వకుంట్ల కుటుంబ ఆస్తులపై సౌధ పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షన్ దారులకు ప్రతీ నెల ఒకటవ తేదీ నుండి ఐదో తేదీలోపు జీతాలు అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోబోతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు.

# పూంచ్‌లో మరణించిన బాధిత కుటుంబాలకు రాజ్‌నాథ్ సింగ్ పరామర్శ

(మొదటి పేజి తరువాయి)

లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా కూడా రాజ్‌నాథ్ వెంట ఉన్నారు. అలాగే రాజౌరీ జిల్లాలో సైనికుల దాడిలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పౌరులను పరమర్శించారు.కాగా డిసెంబర్ 21న జమ్మూకశ్మీర్‌లోని పూంచ్‌లో ఉగ్రదాడి జరిగిన విషయం తెలిసిందే.? సైనికులతో కూడిన రెండు వాహనాలు వెళుతుండగా.. ఉగ్రవాదులు ఆకస్మిక దాడికి పాల్పడ్డారు. వెంటనే సైనికులు ప్రతిదాడి చేయగా ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ క్రమంలో నలుగురు జవాన్లు వీర మరణం పొందారు. అనంతరం ప్రాంతాన్ని భద్రతా దళాలు తమ ఆధీనంలోకి తీసుకున్నాయి. నిర్బంధ తనిఖీలతో ఉగ్రవాదులను ఏరివేసేందుకు ముమ్మర చర్యలు చేపట్టాయి.ఉగ్రదాడిపై దీనిపై విచారణ జరపడానికి సైన్యం ఘటనాస్థలి వెళ్లింది. సమీపంలోని గ్రామం నుంచి 8 మంది పౌరులను భద్రతా దళాలు అదుపులోకి తీసుకున్నాయి. వీరిలో ముగ్గురు తోపాపీర్ ప్రాంతంలో చనిపోయి కనిపించడంతో ఆ ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీనిపై ఆర్మీ అంతర్గత విచారణకు ఆదేశించింది. క్షేత్రస్థాయిలో పరిస్థితిని సమీక్షించేందుకు ఆర్మీ చీఫ్ జనరల్ మనోజ్ పాండే జమ్ములో పర్యటించారు. పూంచ్, రజౌరీలో ఉద్రిక్తతల నేపథ్యంలో జమ్ము కశ్మీర్ అధికారులు ఇంటర్నెట్ సేవలపై నిషేధం విధించారు.అయితే వీరు ముగ్గురు ఎలా మరణించారనే విషయంపై ఎటువంటి సమాచారం ఇవ్వలేదు. దీనికి ముందు పౌరులతో వ్యవహరించేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని ఆర్మీకి రాజ్‌నాథ్ సింగ్ పిలుపునిచ్చారు. భారత పౌరులను బాధపెట్టే ఏ పొరపాట" ఆర్మీ చేయలేదని అన్నారు. 'మీరు దేశ రక్షకులు. అయితే దేశ భద్రతతో పాటు ప్రజల హృదయాలను గెలుచుకునే బాధ్యత కూడా మీపై ఉందని నేను మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాను. దేశ పౌరులను బాధపెట్టే తప్పులు మీరు చేయకూడదు' అని తెలిపారు.

## అన్నిరంగాల్లో రాణిస్తున్న మహిళలు

తిరుపతి,డిసెంబర్27 మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, ఆడ పులులు క్రీడల్లో దూసుకుపోతున్నారని మంత్రి ఆర్కే రోజా అన్నారు. ఆమె బుధవారం శ్రీపద్మావతి మహిళ యూనివర్సిటీలో ఇంటర్ స్టేట్ యూనివర్సిటి ఉమెన్స్ వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. ఏపీలో 'ఆడుదాం ఆంధ్రా' నిన్నటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించామని తెలిపారు. శ్రీపద్మావతి మహిళ యూనివర్సిటీకు వస్తే తన పుట్టింటికి వచ్చినట్లు అనిపిస్తుందని అన్నారు. చంద్రబాబు నాయుడుకు 175 సీట్లకు అభ్యర్థులు దొరకని పరిస్థితి ఉందని విమర్శించారు. రాష్ట్రం పరిస్థితి దేవుడు ఎరుగు.. కుప్పం నియోజకవర్గం అయినా కాపాడుకోవాలని బాబు పర్యటనకు వస్తున్నారని ఎద్దేవా చేశారు. 14 ఏళ్లు సీఎంగా, 40 ఏళ్లుగా కుప్పం ప్రజలకు ఎలాంటి అభివృద్ధి చేయలేదని మండిపడ్డారు. కుప్పం మున్సిపాలిటీ, కుప్పం రెవెన్యూ డివిజన్‌లో వేల పెన్షన్లు, ఇళ్లు, సంక్షేమ పథకాలను ఇచ్చింది సీఎం జగన్ అని తెలిపారు. 2024లో చంద్రబాబును కుప్పంలో ప్రజలు ఫుట్‌బాల్ ఆడుతారని మంత్రి రోజా అన్నారు. ఏపీని అభివృద్ధి చేసి సీఎం జగన్ మోహన్రెడ్డి చూపిస్తున్నారని తెలిపారు. వైఎస్సార్‌సీపీ నుంచి బయటకు వెళ్తే సూసైడ్ చేసుకున్నట్లేనని ఆమె తెలిపారు. పదవులే పరమావధిగా ఉన్నవాళ్లకు పార్టీలు మారితే భవిష్యత్ ఉండదని మంత్రి రోజా అన్నారు.

## జనసేనలో చేరిన వైకాపా ఎమ్మెల్సీ వంశీకృష్ణ

వంశీ కృష్ణ ఐపై సోషల్ మీడియాలో ప్రచారం సాగుతుండడంతో.. నిన్న వైసీపీ జిల్లా అధ్యక్షుడు కోలా గురువులు.. వంశీని కలిసి చర్చలు జరిపారు. పార్టీ మారే ఆలోచన లేదని వంశీకృష్ణ తనకు చెప్పారని ఈ సందర్భంగా వెల్లడించారు.. దీనిపై మాత్రం వంశీ కృష్ణ స్పందించలేదు. కానీ, నేడు మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయానికి వైసీపీ ఎమ్మెల్సీ వంశీ కృష్ణ అనుచరులతో సహా వెళ్లి పార్టీ అధినేత పవన్ కల్యాణ్ సమక్షంలో పార్టీలో చేరారు. వంశీతో నాకు 2009 నుంచే పరిచయం ఉందని పవన్ అన్నారు. ప్రజా రాజ్యం యువజన విభాగం యువరాజ్యం అధ్యక్షునిగా ఉన్నప్పటి నుంచి వంశీతో నాకు పరిచయం ఉందన్నారు. ఎమ్మెల్సీగా ఉండి కూడా వంశీ జనసే నలోకి వచ్చిన ఆయనని మనస్ఫూర్తిగా పార్టీలోకి ఆహ్వానిస్తున్నాను.. వంశీ తన సొంతింటికి వచ్చారు.. ఆయన పార్టీలోకి వచ్చిన విధానం నాకు నచ్చింది.. వంశీ ఏ నమ్మకంతో జనసేనలోకి వచ్చారో.. ఆ నమ్మకం కొల్పోకుండా పార్టీ అండగా ఉంటుంది అని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చెప్పారు. వంశీని నేనో నియోజకవర్గం దృష్టిలో నేను చూడడం లేదు.. వంశీ వంటి నేతలు రాష్ట్రానికి అవసరం.. వంశీకి చాలా బలంగా పార్టీ అండగా ఉంటుందని పవన్ హామీ ఇచ్చారు. వంశీ కృష్ణ శ్రీనివాస్ ప్రజారాజ్యం పార్టీ నుంచే రాజకీయ ప్రవేశం చేశారు. యాదవ సామాజి కవర్గంలో బలమైన స్థానం ఉన్నప్పటికీ, 2019 ఎన్నికల కు ముందు విశాఖ తూర్పు నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే టిక్కెట్ నిరాకరించడంతో వైసీపీ పార్టీతో వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్‌కు విభేదాలు మొదలయ్యాయని చెబుతున్నారు. ఆ తర్వాత వైఎస్ఆర్‌సీపీ నగర అధ్యక్ష పదవిని కట్టబెట్టింది వైసీపీ.. 2021లో జరిగిన మున్సిపల్ ఎన్నికలలో 21వ వార్డు నుండి కార్పొరేటర్‌గా పోటీ చేసి భారీ మెజారిటీతో గెలుపొందారు.

# రోగులకు సేవలు అందిచడంలో ముందుండాలి



భీంపూర్ ,ఆదిలాబాద్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భీంపూర్ పరిధిలోని అంతర్బంద్ హెల్త్ వెల్నెస్ సెంటర్ ను సందర్శించి పలు రికార్డులు, రిజిస్ట్రేషన్ రిపోర్ట్ లను పరిశీలించడం జరిగిందని మండల ఆరోగ్య విస్తీర్ణాధికారి లింగంపల్లి జ్ఞానేశ్వర్ తెలిపారు. అనారోగ్యం కారణంతో వచ్చిన ప్రతి వ్యక్తిని చెప్పిన లక్షణాలను బట్టి పరీక్షించి, అవసరమైనచో రక్తపూతలను, రక్తపరీక్షలను నిర్వర్తించాలని తగు విధమైన ఆరోగ్య సలహాలు సూచనలు తెలియపరచాలని,తప్పనిసరి పరిస్థితుల్లో వైద్యాధికారితో పరీక్షింప చేయాలని ఉపకేంద్ర సిబ్బందికి సూచించారు, ఆతర్వాత "మన సంకల్పం వికసిత భారత్"అంతర్బంద్, జెల్కోరి గ్రామంలలో పాల్గని అందరు ఆబాకార్డులు కలిగి ఉండాలని లేని వారు సంబందిత ఆశా, ఆరోగ్య కార్యకర్తలను సంప్రదించినట్లైతే వారు క్రియోట్ చేసి ఇవ్వగలరని,ఈ కార్డు వల్ల అనారోగ్య అత్యవసర పరిస్థితుల్లో, శస్త్రచికిత్సల సమయంలో ప్రతి ఒక్కరికీ ఉచిత సేవలు పొందడానికి అవకాశం ఉంటుందని,30 సంవత్సరాలు, ఆపైబడిన వారందరు అసంక్రామిత వ్యాధుల పరీక్షలు మా ఆశా ఆరోగ్య కార్యకర్తలు,యం.యల్.హెచ్.పీ లతో చేయించుకోవాలని వ్యాధినిర్ధారణ తర్వాత వైద్యాధికారి గారి పరీక్షలు సూచనల ప్రకారంగా క్రమం తప్పకుండా మందులను సూచించిన వ్యాయామాలను నిత్యం చేయాలని,రెండు నెలల నుండి తగ్గని జ్వరం, దగ్గు,తెమడలో/కళ్ళెలో రక్తం ఉన్నయెడల, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం జరిగినట్లైతే మా ఆశ, ఆరోగ్య కార్యకర్తలను,యం .యల్.హెచ్.పీలను సంప్రదించినట్లైతే వారు తెమడ పరీక్షలను నిర్వహిస్తారు, ఒకవేళ వ్యాధి నిర్ధారణ ఐనట్లైతే వెంటనే మందులను పంపిణీ చేసి నిత్యం పర్యవేక్షణ చేయగలరని, గిరిజనులకు సికెల్ సెల్ అనీమియా పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఇట్టి పరీక్షలను చేసుకోవాలని సూచించారు ఈకార్యక్రమంలో పర్యవేక్షకులు బి.గంగాధర్,యం.యల్.హెచ్.పి జి.సంధ్యారాణి, ఆరోగ్య కార్యకర్త జి.విజయలక్ష్మి, ఉపకేంద్ర ఆశాకార్యకర్తలు సీతాబాయ్, హిమబిందు,అనసూయ,గుణాదేవి, పాల్గొన్నారు

# పభుత్వం ల్యాబ్ టెక్నీషియన్ సమస్యలను పరిష్కరించాలి



మేడ్చల్ మల్కాజ్గిరి: తెలంగాణ నేషనల్ హెల్త్ మిషన్లో పనిచేస్తున్న ల్యాబ్ టెక్నీషియన్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని జిల్లా అధ్యక్షులు నరసింహ అన్నారు బుధవారం సాయంత్రం ఉప్పల్ రింగ్ రోడ్ లోని ప్రైమరీ హెల్త్ సెంటర్లో జిల్లా కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ల్యాబ్ టెక్నీషియన్లు అనేక రకాల సమస్యలతో సతమతమవుతున్నారని తెలిపారు.

వేతనాలు సరైన సమయానికి రాకపోవడంతో అనేక రకాల ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు పని దినాల్లో పని చేయవలసి ఉంటుందని కానీ సెలవు దినాల్లో కూడా పనిచేయడం అన్నది ప్రభుత్వం ఆలోచించి సెలవు దినాలు సెలవు ప్రకటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివ, కుమార్, పావని, నాగలక్ష్మి, రేవతి, ఉమా, మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమలో అమ్మోనియా గ్యాస్ లీక్

## – 12మందికి అస్వస్థత



చెన్నై, తమిళనాడులోని కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ పరిశ్రమలో మంగళవారం అర్ధరాత్రి ఘోర ప్రమాదం జరిగింది. ఈ పరిశ్రమలోని పైపులైన్ నుంచి అమ్మోనియా గ్యాస్ లీకవ్వడంతో 12 మంది అస్వస్థతకు గురయ్యారు. అమ్మోనియా అన్‌లోడ్ చేస్తున్న సబ్-సీ పైప్‌లైన్‌లో లీకులు ఏర్పడినట్లు తెలుస్తుంది.కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఒక ప్రైవేట్ కంపెనీ ఎన్నూర్‌లో ఉంది. ఈ పరిశ్రమలో ఎరువులు తయారీ జరుగుతుంది. ఇందుకు అమ్మోనియాను ముడిసరుకుగా వాడతారు. అయితే.. మంగళవారం అర్ధరాత్రి 12:45 సమయంలో సముద్ర తీరంలో పైప్‌లైన్ ప్రీ-కూలింగ్ ఆపరేషన్ జరుగుతుండగా, పైప్‌లైన్ నుంచి అమ్మోనియా గ్యాస్ లీక్ అయింది. ఘాటైన గ్యాస్ వాసన వ్యాపించడంతో స్థానిక పెరియకుప్పం, చిన్నకుప్పం గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిపడ్డారు. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకున్నారు. వెంటనే అప్రమత్తమైన ఆరోగ్య శాఖా అధికారులు.. ఆయా గ్రామాల్లో అంబులెన్స్‌లు, ఇతర ట్రాన్స్‌పోర్టు సదుపాయాలను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం 12 మంది ఆస్పత్రిలో చేరినట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని డాక్టర్లు వెల్లడించారు. గ్యాస్ లీకేజీతో స్థానిక గ్రామాల ప్రజలను పునరావాస ప్రాంతాలకు తరలించినట్లు అధికారులు తెలిపారు.

# కొవిడ్ కలవరం

## – అప్రమత్తమైన వైద్య సిబ్బంది



పార్వతీపురం, జిల్లాలో తొలి కొవిడ్ కేసు నమోదైంది. జియ్యమ్మవలస మండలంలో ఓ మహిళాకు కరోనా నిర్ధారణ అయినట్లు డీఎంహెచ్‌వో బి.జగన్నాథరావు తెలిపారు. దీంతో వైద్య సిబ్బంది అప్రమత్తమైంది. ఈ మేరకు జియ్యమ్మవలస పీహెచ్‌సీ వైద్యాధికారి పి.జగదీష్ తన సిబ్బందితో కలిసి జియ్యమ్మవలస మండలంలో ఆ గ్రామానికి వెళ్లారు. కొవిడ్ లక్షణాలు ఉన్నవారికి వివిధ పరీక్షలు చేశారు. అయితే అందరికీ నెగిటివ్ రావడంతో ఊపిరి పీల్చుకున్నారు. అసలు ఆ గ్రామానికి చెదిన 12 మంది అయ్యప్ప భక్తులు శబరిమలకు వెళ్లి బుధవారం తిరిగి ఇళ్లకు చేరుకున్నారు. వారిలో భార్యాభర్తలు శు క్రవారం పార్వతీపురం వెళ్లేటప్పుడు రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. దీంతో మహిళ తలకు గాయం కావడంతో జిల్లా కేంద్రాసుపత్రికి తరలించారు. పరిస్థితి మెరుగవకపోవడంతో విజయనగరం మహారాజా ఆసుపత్రికి రిఫర్ చేశారు. వారు అక్కడి నుంచి విశాఖ కేజీహెచ్‌కి తరలించారు. వైద్యులు ఆమెకు ఆదివారం సాయంత్రం కొవిడ్ టెస్టు చేయగా జెఎన్-1 కొత్త వేరియంట్ ఉన్నట్లు గుర్తించి తగు జాగ్రత్తలతో చికిత్స అంది స్తున్నారు. ప్రస్తుతం ఆమె కోమాలో ఉన్నట్లు వైద్యులు తెలిపారని జియ్యమ్మ వలస పీహెచ్‌సీ వైద్యాధికారి జగదీష్ చెప్పారు. ఆ గ్రామంలో అందరికీ టెస్టులు చేశామని, ఎవరికీ కరోనా నిర్ధారణ కాలేదని ఆయన వెల్లడించారు. గ్రామస్థులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు

# మరో కొవిడ్ కేసు నమోదు



ఏలూరు, జిల్లాలో మరో కొవిడ్%--%19 పాజిటివ్ కేసు నమోదైంది. ముదినేపల్లి పీహెచ్ సీ పరిధిలోని 28 ఏళ్ల వ్యక్తి అనుమానిత లక్షణాలతో బాధ పడుతుండగా, విజయవాడలో టెస్టు చేయించుకోగా కొవిడ్ పాజిటివ్‌గా నిర్దారణ అయిందని డీఎంహెచ్‌వో కార్యాలయ వర్గాలు తెలిపాయి. ఆ వ్యక్తి హెూం ఐసొలేషన్‌లో స్థానిక వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. ఇంతకుముందు ఏలూ రులో ఓ వైద్యునికి కొవిడ్ పాజిటివ్ నిర్దారణ కాగా, వైరస్ ఏ వేరియంట్‌కు చెందిందో తెలుసుకునేందుకు శ్వాబ్ నమూనాను జీనోమ్ సీక్వెన్సింగ్ నిమిత్తం విజయవాడలోని స్టేట్ ల్యాబ్‌కు పంపించారు. ఆ నివేదిక రావాల్సి వుంది. ఏలూరు ప్రభుత్వ సర్వజనాసుపత్రిలో ఐసోలేషన్ వార్డు ప్రారంభించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేశారు. పాజిటివ్ కేసులు అధికంగా వస్తే ఎలా ట్రీట్ చేయాలో సన్నద్ధత కోసం మాక్‌డ్రిల్ నిర్వహించారు.

# మళ్లీ ఆస్పత్రిలో చేరిన ప్రముఖ హీరో



తమిళనాట సినీ ఫాలోయింగ్తో పాటు పొలిటికల్ ఇమేజ్ కూడా ఉన్న నాయకులలో విజయ్ కాంత్ ఒకరు. ఆయన ఎన్నో సూపర్ హిట్ సినిమాలకు ప్రాణం పోసి లక్షల మంది అభిమానులను సంపాదిం చుకున్నాడు. అయితే డీఎండీకే అధినేత విజయకాంత్ ఈ మధ్య కాలంలో తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. తాజాగా మరోసారి విజయ్ కాంత్ హాస్పిటల్లో చేరినట్లు తెలుస్తోంది. రెగ్యూలర్ చెకప్ కోసమే ఆయన ఆసుపత్రిలో చేరినట్లు కుటుంబ సభ్యులు చెబుతున్నారు. రెండు రోజుల్లో డిశ్చార్జ్ అవుతారని సమాచారం. కాగా, విజయకాంత్ ఇటీవల తీవ్ర అనారోగ్యంతో 20 రోజుల పాటు ఆసుపత్రిలో చికిత్స పొందిన విషయం తెలిసిందే. ఇటీవలే ఆయన డిశ్చార్జ్ అయ్యారు

# నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులను రెగ్యులర్ చేయండి

## ఆదిలాబాద్ నేషనల్ హెల్త్ మిషన్ సంఘం ఆధ్వర్యంలో మంత్రికి వినతి పత్రం



ఆదిలాబాద్, తెలంగాణ మహిళ శ్రీ శిశు సంక్షేమ మరియు గ్రామపంచాయతీ శాఖ మంత్రి ధనసరి అనసూయ ని నేషనల్ హెల్త్ మిషన్ ఆదిలాబాద్ సంఘం ఆధ్వర్యంలో మంత్రిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు దొంతుల ప్రవీణ్ నేషనల్ హెల్త్ మిషన్లో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను మంత్రి ధనసరి అనసూయ సీతక్కకు వివరించారు. నేషనల్ హెల్త్ మిషన్ ఆరోగ్య శాఖ లో పనిచేస్తు అన్ని అర్హతలు ఉండి చాలా వరకు, స్టేట్ సెలక్షన్, జిల్లా సెలక్షన్ ద్వారా తగిన అర్హతలు ఉండి గత 10సంవత్సరాల పై నుండి 40కి పైగా హెూదాలో కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ పద్ధతిలో నిర్వీరామంగా స్వరాష్ట్రం లో మా సేవలను అందిస్తున్నామని తెలిపినారు. ఆగస్టు 2023 లో జరిగిన అసెంబ్లీ సమావేశం సమయంలో తమకు ఫోన్ చేయడం జరిగిందని తెలిపారు ఆదిలాబాద్ జిల్లాకు వచ్చినప్పుడు తప్పకుండా తమను కలిసి శరణు వివరించారని ఆ సమయంలో చెప్పినట్టు ప్రవీణ్ మంత్రికి గుర్తు చేశారు. మీ సమస్యను పరిష్కరించేందుకు తమ వంతుగా కృషి చేస్తానని చెప్పారు అంతేకాకుండా జిల్లాలో ఎంతమంది నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులు పనిచేస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు సంబంధిత అధికారులతో మాట్లాడి మీకు న్యాయం జరిగేలా చూస్తానని ఈ సందర్భంగా మంత్రి సీతక్క తెలిపినట్లు ప్రవీణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

# కోవిడ్ లక్షణాలతో విశాఖలో మహిళ మృతి

విశాఖపట్నం, విశాఖలో ఓ మహిళ కోవిడ్ పాజిటివ్‌తో మృతి చెందిందన్న వార్త ప్రజలను కలవరపరిచింది. విశాఖ నగరంలోని కంచరపాలేనికి చెందిన మహిళ (51) ఈ నెల 22న అక్యూట్ రెస్పిరేటరీ డిస్ట్రెస్ సింద్రోమ్‌తో పాటు తీవ్రమైన కిడ్నీ ఫెయిల్యూర్ సమస్యతో, మల్టీ ఆర్గాన్ డిస్ఫంక్షన్ సింద్రోమ్‌తో బాధపడుతూ ఛాతీ ఆస్పత్రిలో చేరారు. ఆమెకు పరీక్షలు చేయగా ఆర్‌టిపిసిఆర్‌లో కోవిడ్ పాజిటివ్ వచ్చింది. అనంతరం ఆమెను డయాలిసిస్ కోసం కెజిహెచ్‌కు ఈ నెల 24న తరలించారు. మంగళవారం ఉదయం ఆమె మృతి చెందారు. కోవిడ్‌తోనే ఆమె మరణించినట్టు ప్రచారం జరిగిందోవిడ్ మరణమని భావించరాదు : కెజిహెచ్ ఆమెది కోవిడ్ మరణమని భావించరాదని కెజిహెచ్ సూపరింటెండెంట్ పి.అశోక్ కుమార్ పేర్కొన్నారు. ఆమె ఆస్పత్రిలో చేరాక ఉత్తమ చికిత్స అందించామని తెలిపారు. ఆమె మరణానికి ముందే చాలా వ్యాధులతో బాధపడుతోందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వాటి వల్ల సంభవించిన మరణమే తప్ప, కేవలం కోవిడ్ వల్ల మాత్రమేనని భావించరాదని నిపుణులు అభిప్రాయపడుతున్నట్టు ఓ ప్రకటనలో తెలిపారు. మృతురాలి కోవిడ్ పరీక్షా ఫలితాలను జినోమ్ నిర్ధారణకు విజయవాడ సెంట్రల్ లేబొరేటరీకి పంపించామని, వాటి ఫలితాల కోసం వేచి చూస్తున్నామని పేర్కొన్నారు. కోవిడ్ కేసుల పట్ల అందోళన చెందాల్సిన పనిలేదని, ప్రజలంతా తగు జాగ్రత్తలు పాటిస్తే సరిపోతుందని అన్నారు. ఉమ్మడి విజయనగరంలో కరోనా కేసులు పార్వతీపురం మన్యం జిల్లా, విజయనగరం జిల్లాల్లో తొలి కరోనా కేసులు నమోదయ్యాయి. పార్వతీపురం మన్యం జిల్లా జియమ్మవలస మండలం కుందరతిరువాడకు చెందిన ఓ మహిళ భర్త ఇటీవల శబరిమలకు వెళ్లి వచ్చారు.



తమ బంధువులకు ప్రసాదాలు పంచే క్రమంలో బైక్ యాక్సిడెంట్‌లో ఆమె గాయపడ్డారు. వైద్యం కోసం విశాఖకు వెళ్లగా..అక్కడ పరీక్షించిన వైద్యులు ఆమెకు కరోనా సోకినట్లు నిర్ధారించారు.విజయనగరం జిల్లా డెంకాడ మండలానికి చెందిన ఓ మహిళ అనారోగ్యంతో విజయనగరంలో ఓ ఆస్పత్రికి వెళ్లారు. వైద్యుల సూచన మేరకు విశాఖ కెజిహెచ్‌కు వెళ్లారు. అక్కడ పరీక్షలు చేయగా కరోనా సోకినట్లుగా నిర్ధారించామనిడిఎంహెచ్ఒఎస్.భాస్కరరావు తెలిపారు.

# ఈ కామర్స్, డిజిటల్ వర్తకంలో వినియోగదారుల రక్షణ అంశంపై అవగాహన సదస్సు





కామారెడ్డి డిసెంబర్ 27 జనవాహిణి

ఈ కామర్స్ , డిజిటల్ వర్తకం ఉపయోగించడం వల్ల వినియోగదారులకు సంపూర్ణ రక్షణ కలుగుతోందని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి మల్లికార్జున బాబు అన్నారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో బుధవారం జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా ఈ కామర్స్, డిజిటల్ వర్తకంలో వినియోగదారుల రక్షణ అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి మల్లికార్జున్ బాబు మాట్లాడారు. ఈ కామర్స్ అనగా ఎలక్ట్రానిక్ కామర్స్, ఎలక్ట్రానిక్ నెట్వర్క్, ఇంటర్నెట్ ద్వారా వస్తువులు, సేవల కొనుగోలు, అమ్మకం , డేటాను ప్రసారం చేయవచ్చని సూచించారు. ఈ కామర్స్ ప్లాట్ ఫారమ్స్ వస్తువులు తయారు చేస్తున్న కంపెనీకి, వాటిని కొనుగోలు చేస్తున్న వినియోగదారులకి మధ్య వారధిగా మాత్రమే ఉంటాయన్నారు. బయట దుకాణాల కంటే ఆన్లైన్లో రేట్లు చాలా తక్కువగా ఉంటాయని తెలిపారు. మంచి గుర్తింపు కలిగిన ఆన్లైన్ ఫ్లాట్ ఫార్మ్ నుంచే కొనుగోలు చేయాలన్నారు. గుర్తింపు లేని రిటైలర్ల నుంచి ఎప్పుడు కొనవద్దని చెప్పారు. ఉచిత బహుమతులు, డిస్కౌంట్లను నమ్మి మోసపోవద్దని సూచించారు. ఖరీదైన వస్తువులను ఆన్లైన్ ద్వారా కొనేటప్పుడు సాధ్యమైనంతవరకు క్యాష్ ఆన్ డెలివరీ ఎంచుకోవాలని చెప్పారు. మోసపూరిత ప్రకటనల పట్ల వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి వినియోగదారుడు డిజిటల్ లావాదేవీలు, సమాచారం మార్పిడి చేసేటప్పుడు కొన్ని స్వీయ జాగ్రతలు పాటించాలన్నారు. ఆటోమేటిక్ సాఫ్ట్వేర్ అప్డేట్లను ఎంచుకోవాలన్నారు. ఒకసారి ఉపయోగించిన పాస్వర్డ్ లను తిరిగి ఉపయోగించకూడదని సూచించారు. ఈ వ్యక్తిగత సమాచారాన్ని బయటకు పంపవద్దని చెప్పారు. అపరిచిత వ్యక్తుల మెయిల్స్, ఫోన్ కాల్స్, ఎస్ఎంఎస్లకు స్పందించవద్దని తెలిపారు. మీ బ్యాంకు ఖాతా వివరాలు, పిన్, సి వి వి నెంబర్ను ఎవరికి చెప్పవద్దని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ, రాష్ట్ర వినియోగ దారుల సహాయక కేంద్రం ద్వారా వినియోగదారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. వినియోగదారులు 1800 425 00333/1967 కి ఫోన్ చేసి సలహాలు, సూచనలు పొందవచ్చని సూచించారు. ప్రతి వినియోగదారుడు కేంద్ర ప్రభుత్వం రూపొందించిన కొత్త వినియోగదారుల రక్షణ చట్టం - 2019 పై అవగాహన పెంచుకొని మోసపూరిత వ్యాపార విధానాల నుంచి రక్షణ కల్పించుకోవాలని కోరారు. జిల్లా కార్మిక శాఖ అధికారి సురేంద్ర కుమార్ మాట్లాడారు. దుకాణాల నిర్వహణ కోసం లైసెన్సులు పొందడానికి దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. సమావేశంలో జిల్లా పౌర సరఫరాల మేనేజర్ అభిషేక్ సింగ్, జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, మెప్మా పీడీ శ్రీధర్ రెడ్డి, జిల్లా వినియోగదారుల సంఘాల సమైక్య అధ్యక్షురాలు బొమ్మెర సువర్ణ చంద్రశేఖర్, జిల్లా డీలర్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మి పతి, రేషన్ షాప్ ల, గ్యాస్ ఏజెన్సీల డీలర్లు, రైస్ మిల్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన గ్రామ,వార్డు సభల నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశా నిర్దేశం

## - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మను చౌదరి



కామారెడ్డి, డిసెంబర్ 27 జనవాహిణి

కామారెడ్డి జిల్లాలోని 526 గ్రామ పంచాయతీలో, 80 మున్సిపల్ వార్డులో ప్రభుత్వ ఆదేశాల మేరకు కట్టుదిట్టంగా ప్రజాపాలన సభలు నిర్వహించి ప్రజల నుంచి మహాలక్ష్మీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత పథకాలకు సంబంధించిన దరఖాస్తులు పకడ్బందీగా స్వీకరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మను చౌదరి నియోజక వర్గ స్థాయి అధికారులులకు, మండల ప్రత్యేకాధికారులు సూచించారు. ప్రజాపాలన గ్రామ,వార్డు సభల నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలపై బుధవారం నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్ లో అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు చేరువగా పాలన అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. అర్హులైన/ నిజమైన లబ్దిదారులకు దశలవారీగా, నిర్ణీత కాలవ్యవధిలో సామాజిక భద్రతా కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యంగా ప్రజాపాలన కార్యక్రమం చేపట్టిందన్నారు. అందులో భాగంగా డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు (8) పని దినాలలో జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీలలోని ప్రతి వార్డులలో సభ నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని ఆయన తెలిపారు. దరఖాస్తులు సమర్పించేందుకు వచ్చే ప్రజలతో మర్యాదపూర్వకంగా మాట్లాడుతూ దరఖాస్తులు స్వీకరించాలని, ప్రజా పాలన నిర్వహణపై ప్రభుత్వ సూచనలు, సలహాలు తప్పకుండా పాటించాలని అన్నారు. ప్రతి మండలం పరిధిలో తహసిల్దార్, ఎంపీడీవో ఆధ్వర్యంలో రెండు బృందాలు ఏర్పాటు చేస్తున్నామని, ఆ బృందాలు ఉదయం 8 నుంచి 12 గంటల వరకు , మధ్యా హ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు రెండు గ్రామా పంచాయతీలలో గ్రామసభలు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని, సిబ్బంది సమయపాలన పాటించాలని ఆదేశించ ారు. షెడ్యూల్ ప్రకారం గ్రామాలు, వార్డులకు వెళ్లాలని, ప్రజాపాలన నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించవద్దని చెప్పారు. మహాలక్ష్మి , రైతు భరోసా, చేయూత, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు మొదలగు పథకాలకు సంబంధించి దరఖాస్తులు సభలు నిర్వహించు ప్రాంతాలలో ఒకరోజు ముందుగానే అందించాలని, గ్రామసభ నిర్వహణపై డప్పు చాటింపు ద్వారా ప్రచారం చేయాలని తద్వారా దరఖాస్తుదారులు ముందుగానే దరఖాస్తు నింపుకొని గ్రామ సభకు వస్తారని అన్నారు. గ్రామంలోని నిరక్షరాస్యులకు దరఖాస్తు నింపడంలో పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు సహకరించేలా చూడాలని మనుచౌదరి తెలిపారు. సభ నిర్వహణకు షామియానా, త్రాగునీరు, కుర్చీలు, అవసరమైన బల్లలు ఏర్పాటు చేయాలని, ప్రతి 100 కుటుంబాలకు ఒక కౌంటర్ ఏర్పాటు చేయాలని, దరఖాస్తుల వెంట ఆధార్, రేషన్ కార్డు జత చేసేలా చూడాలని అన్నారు. అట్టి దరఖాస్తులను ఎప్పటికప్పుడు కంప్యూటర్లో నమోదు చేయాలని, దరఖాస్తుదారునికి రసీదు అందించాలని, ప్రజాపాలన సభ నిర్వహణకు స్థానిక ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని, వారిని భాగస్వామ్యం చేయాలని సూచించారు. గ్రామసభల కౌంటర్ల వద్ద క్యూలైన్ విధానం పాటించేలా చూడాలని, అవసరమైన మేర పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు.

# నంద్యాల జిల్లా కలెక్టరేట్ ముందు NHI 167కె భాదిత రైతుల ధర్నా

- భూముల నష్టపరిహారం పెంచకుంటే న్యాయస్థానం ఆశ్రయిస్తాం.
- భూములకు తక్కువ ధర చెల్లించి రైతులకు అన్యాయం చేస్తున్నా ఎంపి, ఎమ్మెల్యేలు మౌనంగా ఉండడం భాదిస్తోంది.
- భాదిత రైతులను ఆదుకోవాలని జిల్లా కలెక్టర్ కు వినతి.



నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 27. జనవాహిణి న్యూస్. కల్వకుర్తి - నంద్యాల 167కె జాతీయ రహదారి నిర్మాణంలో భూములు కోల్పోయిన భాదిత రైతులకు ప్రభుత్వం అందిస్తున్న నష్టపరిహారం బయటి మార్కెట్ ధరలో సగంకూడా రైతులకు అందడం లేదని, అధికారుల ఏకపక్ష ధోరణి వల్ల తీవ్రంగా నష్టపోతున్నామని నంద్యాల మండలం పెద్ద కొట్టాల మాజీ సర్పంచ్ పి.జయ పాపిరెడ్డి, భాధిత రైతులు మహేష్ నాయుడు,బిళ్ళలాపురం రైతు లు శ్రీరాములు,గడ్డం మోహన్ కృష్ణ,కోటేశ్వరరావు,కొత్తపల్లి రైతులు భాస్కర్ రెడ్డి,సుబ్బారెడ్డి తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం నంద్యాల జిల్లా కలెక్టరేట్ ముందు వందలాదిమంది భాదిత రైతులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్వకుర్తి - నంద్యాల 167కె జాతీయ రహదారి నిర్మాణం కోసం ప్రభుత్వం భూసేకరణ రైతులకు శాపంగా మారిందని, రైతుల ప్రమేయం లేకుండా జాతీయ రహదారి నిర్మాణం కోసం భూములు తీసుకుంటున్నారని వారు ఆరోపించారు. కనీసం గ్రామ సభలు పెట్టి భాదిత రైతులతో మాట్లాడే తీరిక, ఓపిక రెవిన్యూ, జాతీయ రహదారి అధికారులకు లేదని, వారే మా పొలం ధర నిర్ణయించి బ్యాంకులో డబ్బులు జమచేస్తాం తీసుకోండని భాదిత రైతులకు నోటీసులు ఇవ్వడం దారుణం అని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రం నంద్యాల పట్టణానికి కేవలం రెండు, మూడు కిలోమీటర్ల దూరంలోనే మా విలువైన భూములు 167కె జాతీయ రహదారి నిర్మాణంలో పోతున్నాయని, ఎకరం పొలం బయటి మార్కెట్ లో రెండు నుంచి ఐదు కోట్ల రూపాయల విలువ ఉందని, ప్రభుత్వం మాత్రం మార్కెట్ విలువ ఆధారంగా ఎకరాకు మూడు,ఆరు లక్షల రూపాయలు నష్ట పరిహారం ఇస్తున్నామని నోటీసులు ఇవ్వడం ఎంత వరకు న్యాయం అని రైతులు నిలదీసారు. రైతులకు ప్రభుత్వం ఇంత అన్యాయం చేస్తున్నా ఎంపి, ఎమ్మెల్యేలు మౌనంగా ఉండడం భాదిస్తుందన్నారు. మాకు సరైన నష్ట పరిహారం చెల్లించకుంటే న్యాయస్థానం ఆశ్రయిస్తామని భాదిత రైతులు హెచ్చరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ కి డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. కలెక్టరేట్ వద్ద పెద్ద కొట్టాల,అయ్యలూరు, బిళ్ళళాపురం,కొత్తపల్లి తదితర గ్రామాల భాదిత రైతులు వచ్చి ప్రభుత్వం నిర్ణయంకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రూరల్ సిఐ దస్తగిరి బాబు, మూడవ పట్టణ సిఐ నరసిహులు, ట్రాఫిక్ పోలీసులు అధిక సంఖ్యలో చేరుకొని రైతు ప్రతినిధులతో మాట్లాడి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేయడంతో రైతులు ధర్నా విరమించారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో క్రీడాకారులకు టీ షర్టు పంపిణీ



కామారెడ్డి డిసెంబర్ 27 జనవాహిణి

కామారెడ్డి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎంపికైన, కామారెడ్డి జిల్లాలోని క్రీడాకారులకు టీ షర్టు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పోలబోయిన సత్యం మాట్లాడుతూ క్రీడాకారులు ఆటల్లో తమ యొక్క ప్రతిభను కనబరిచి పుట్టిన ఊరికి, రాష్ట్రానికి, దేశానికి పేరు తీసుకు రావలసిందిగా కోరారు. రోటరీ క్లబ్ ఎల్లప్పుడూ క్రీడాకారులను ప్రోత్సహిస్తూనే ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ కార్యదర్శి రాజనరసింహారెడ్డి, శ్రీశైలం, సుధాకర్, ధనంజయ, నాగభూషణం, నంగునూరు కాశీనాథం, పనస అంజయ్య, గడ్డం గంగారెడ్డి, కృష్ణమూర్తి, రమణ, వైకే, చారి తదితరులు పాల్గొన్నారు.

# పొగ మంచుతో వాహనదారులు జాగ్రత్త

## - జిల్లా ఎస్పి సింధూ శర్మ



కామారెడ్డి డిసెంబర్ 27 జనవాహిణి

పొగమంచు కారణంగా ఉదయం రోడ్డు పైకి వచ్చే వాహనదారులు జాగ్రత్తగా ఉండాలని జిల్లా ఎస్పీ సింధు శర్మ సూచించారు. పొగమంచు వల్ల సరిగా కనపడక పోవడంతో రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయని, ప్రమాదాలు జరగకుండా నడపాలని కోరారు. వాహనం హెడ్లైట్లను తక్కువ దూరంలో ఉండేట్లు గా పెట్టుకోవాలని, వాహన వేగాన్ని తగ్గించాలని సూచించారు.ఎదురుగా వచ్చే వాహనాల శబ్దాన్ని విని మీ వాహనాన్ని నడపాలన్నారు. ఇండికేటర్ లను వాడుతూ, మలుపు తిరిగేటప్పుడు వెనక నుండి వచ్చే వాహనాలు నెమ్మదిగా వెళ్లేలా కనీసం పది సెకన్ల పాటు సూచన ఇవ్వాలని సూచించారు. ముందు వెళ్తున్న వాహనాలను ఓవర్ టేక్ చేయవద్దని కోరారు. వాహనాల మధ్య దూరం పాటించాలని, రహదారిపై దృష్టి కేంద్రీకరించాలన్నారు. ట్రాఫిక్, వాతావరణ పరిస్థితులపై దృష్టి పెట్టడం ప్రతి డ్రైవర్ బాధ్యత అన్నారు.

# ఆర్థిక బకాయిలను చెల్లించాలి...యుటీఎఫ్.



బనగానపల్లె ప్రతినిధి. డిసెంబర్ 27. జనవాహిణి న్యూస్.బనగానపల్లె తాసిల్దార్ కార్యాలయం ఎదుట ప్రతినెలా ఒకటో తేదీన జీతాలు చెల్లించాలని, ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థిక బకాయిలు విడుదలపై నిరసన కార్యక్రమాన్ని మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్.ప్రతాప్, ఎం.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిరసన దీక్ష కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా సహాధ్యక్షులు కే సత్య ప్రకాష్ మాట్లాడుతూ ఉద్యోగులు,ఉపాధ్యాయులు మరియు పెన్షనర్లకు ప్రతినెలా ఒకటో తేదీన జీతాలు చెల్లించాలని, అంతేకాకుండా పిఎఫ్, ఏపీజిఎల్ఐ, పిఆర్సి డిఎ బకాయిలు, సరెండర్ లీవ్ బకాయిలు మొదలగు ఆర్థిక బకాయిలన్నింటిని తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. గత రెండు సంవత్సరాల కాలంగా ఈ నిబంధనలు ఉల్లంఘించబడుతున్నాయి .ప్రతి నెల15వ తేదీ వరకు కూడా చాలామందికి జీతాలు చెల్లించడం లేదు. దీనివల్ల ఉద్యోగ,ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. బ్యాంక్ లోన్ లు కలిగిన వారికి ప్రతి నెలలో సకాలంలో వాయిదాలు చెల్లించనందున పెనాల్టీ కట్టవలసి వస్తుంది. కాబట్టి ప్రతినెలా ఒకటో తేదీన తప్పక జీతాలు చెల్లించాలని, పెన్షన్లు చెల్లించుటకు తగు చర్యలు తీసుకోవాలని జాయింట్ స్టాఫ్ కౌన్సిల్లో ప్రస్తావించినప్పటికీ వారు హామీ ఇచ్చినా ఎటువంటి ఫలితం లేకుండా పోయింది. ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్ల ఉన్న నిర్లక్ష్య ధోరణి విడనాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కన్వీనర్ యు.దస్తగిరి, మండల సహా అధ్యక్షులు చల్లా కృష్ణయ్య, ఆర్థిక కార్యదర్శి ఎం.విజయ్ కుమార్, జిల్లా కౌన్సిలర్లు కేయం.నాగరాజు, వై మనోహర,వీర కుమార్ రెడ్డి,సుధాకర్, కే.గోపాల్ మరియు సత్యనారాయణ రెడ్డి మొదలగు వారు ధర్నాలో పాల్గొన్నారు.

# ఉచితంగా లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు అందజేత



పెద్దపల్లి:రామగిరిబీ(జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్)
రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన సెంట్రింగ్ పని చేసే కార్మికులకు ఉచిత లేబర్ ఇన్సూరెన్స్ కార్డులను భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి తన సొంత ఖర్చులతో లేబర్ ఇన్సూరెన్స్ కార్డులను బుధవారం పంపిణీ చేశారు. తద్వారా స్వామి మాట్లాడుతూ..... అవగాహన లేక చాలామంది కార్మికులు ఈ లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు తీసుకోవడం లేదన్నారు. ఈ కార్డు ద్వారా అనేక సంక్షేమ పథకాలు మరియు ఆరు లక్షల ఇన్సూరెన్స్ వర్తిస్తాయన్నారు.

# న్యూ ఇయర్ వేడుకలపై పోలీసుల ఆంక్షలు..

- న్యూ ఇయర్ వేడుకలు సంతోషంతో జరుపుకోవాలి.

- జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి ఐపీఎస్ గారు.




నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 27. జనవాహిణి న్యూస్. కొద్ది రోజుల్లో 2023వ సంవత్సరం ముగిసిపోనుంది. కొత్త ఏడాదికి 2024 కు గ్రాండ్‌గా వెల్‌కమ్ చెప్పడానికి నంద్యాల జిల్లా ప్రజలు ఆనందోత్సాహాల మధ్య న్యూ ఇయర్ సెలబ్రేషన్స్‌ను జరుపుకోవడానికి యువత సమాయాత్తమౌతోంది. ఈ సందర్భంలో నంద్యాల జిల్లా పరిధిలో న్యూ ఇయర్ వేడుకలకు సంబందించి జిల్లా పోలీసు వారు కొన్ని ఆంక్షలు విదించారు. డిసెంబర్ 31 తేదీ రాత్రి ఒంటి గంట వరకు మాత్రమే కొత్త ఏడాది వేడుకలు జరుపుకోవాలి. న్యూ ఇయర్ ఈవెంట్స్ జరుపుకునేవారు రెండు రోజుల ముందుగా పోలీసుల పర్మిషన్ తీసుకోవాలి మరియు సీసీ కెమరాల పర్యవేక్షణ తప్పనిసరి. మోటార్ బైక్ ల సైలెన్సర్ తీసివేసి ఆదిక శబ్ధం వచ్చేలా రోడ్లపై ప్రయాణించరాదు. మద్యం సేవించి రోడ్లపై ప్రయాణించరాదు. వాహనాలపై ఆదిక వేగంతో మరియు ప్రమాదకరమైన డ్రైవింగ్ చేయరాదు. అవుట్- డోర్ కార్యక్రమాలు జరిగే ప్రాంతాల్లో డీజే సౌండ్ బాక్సులు, బాణాసంచాను కాల్చడానికీ అనుమతి ఇవ్వట్లేదని స్పష్టం చేశారు. మహిళలపై ఎలాంటి వేధింపులకు పాల్పడకుండా నిరోధించడానికి దిశ పోలీసులు మరియు జిల్లా పోలీసు యంత్రాంగం అందుబాటులో ఉంటాయని తెలిపారు. వైన్ షాపులు నిర్దేశిత సమయంలోగా మూసివేయాల్సి ఉంటుందని, మైనర్లకు మద్యం విక్రయించే దుకాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహిస్తామని, మద్యం మత్తులో వాహనాలను నడిపే వారు, మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని, బైక్ రేసర్లపై నిఘా ఉంచుతామని అన్నారు. శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా అన్ని చర్యలను తీసుకుంటున్నామని, పోలీసులకు సహకరించాలని సూచించారు. పెట్రోలింగ్ ముమ్మరం చేస్తామని వివరించారు. ప్రత్యేక పోలీసు బృందాలను నియమిస్తామని అన్నారు. ఈ నిబందనలు పాటించని వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. పై నిభందనలు పాటిస్తూ న్యూ ఇయర్ వేడుకలు అందరూ సంతోషంతో జరుపుకోవాలని నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి ఐపీఎస్ గారు జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# మునుగోడు నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చి దిద్దుతా...

**నియోజకవర్గం బెల్టు షాపుల మూసివేత పై కార్యాచరణ ప్రకటించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి.**

నాంపల్లి/డిసెంబర్ 25
మునుగోడు నియోజకవర్గం ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దే దిశగా అడుగులు ప్రతి గ్రామానికి గ్రామ అభివృద్ధి కమిటీలను ఏర్పాటు చేసుకొని అభివృద్ధి చేసుకోవాలని నియోజకవర్గ ప్రజలకు దిశా నిర్దేశం గ్రామ అభివృద్ధి కమిటీల పనితీరును పరిశీలించ డానికి త్వరలోనే నియోజకవర్గ గ్రామస్తులతో కలిసి 10 బస్సుల్లో ఆర్మూర్ నియోజకవర్గంలో స్టడీ టూర్ కు ప్లాన్ మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో మునుగోడు మండలంలోని 26 గ్రామాల ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు మునుగోడు ఎమ్మెల్యే శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారు ఈ సమావేశంలో ముఖ్యంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న బెల్ట్ షాపులను మూసివేయాలని ప్రజలకు సూచించారు ప్రచారం చేస్తున్న సందర్భంలో ఎంతో మంది మహిళలు గ్రామాలలో విచ్చలవిడిగా ఉన్న బెల్టు షాపులో వల్ల సంసారాలు ఆగమవుతున్నాయని తమ దృష్టికి తీసుకొచ్చారని ఎన్నికల ప్రచారంలో బెల్ట్ షాపులు మూసేస్తానని హామీ ఇచ్చిన దానికి అనుగుణంగా బెల్ట్ షాప్ ల మూసివేతకు కార్యచరణ ప్రకటించారు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి బెల్ట్ షాప్ ల విషయంలో చాలా సీరియస్ గా ఉంటానని తాగుడు వల్ల ఎన్నో కుటుంబాలు నాశనం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు మద్యపానానికి వ్యతిరేకం కాదని కానీ బెల్ట్ షాపులు ఎక్కడపడితే అక్కడ దొరకడం వల్ల యువత చెడిపోతుందన్నారు చట్ట ప్రకారం బెల్ట్ షాపులు అమ్మడానికి వీలులేదని గ్రామాలలో నాయకులు అందరూ ఏకమై బెల్టు షాపులు లేకుండా చేయాలని పిలుపునిచ్చారు బెల్ట్ షాపుల్ని బంద్ చేయించాల్సిన బాధ్యత మీ అందరి పైన ఉందని ఈ అంశం రాజకీయంతో సంబంధం లేదన్నారు
నా పదవి పోయినా పర్లేదు బెల్ట్ షాపులు మాత్రం మూసివేయాల్సిందే అని ఈ విషయంలో రాజు పడేది లేదని మరోసారి స్పష్టం చేశారు రాబోయే తరాలకు ఈ విచ్చల విది తాగుడు వాళ్ల మనం ఏ సందేశం ఇస్తున్నాము ప్రశ్నించారు బెల్ట్ షాపులు మోసేయడం అనేది గ్రామంలో ఉన్న ప్రతి ఒక్క సామాజిక బాధ్యతని గుర్తు చేశారు బెల్ట్ షాప్ లో మూసివేసే ప్రయత్నంలో నాతోపాటు నడిచిన వాళ్లకే ప్రాముఖ్యత ఇస్తానని నేను తీసుకున్న ఈ నిర్ణయం నాకోసం కాదు సమాజం కోసం ప్రజల కోసం అన్నారు 2014 ముందు గ్రామాలలో బెల్ట్ షాపులు లేవని కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు బెల్ట్ షాపులు లేవని టిఆర్ఎస్ ప్రభుత్వంలో బెల్ట్ షాపులు వచ్చి ఎంతోమంది యువకులు చనిపోయారని వీటిని కంట్రోల్ చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మనందరి మీద ఉందని గుర్తు చేశారు ఈ విషయాన్ని ప్రతీ కార్యకర్త ఆషామాషగా తీసుకోవద్దు బెల్ట్ షాపు ఉద్యమం మునుగోడు నుండే మొదలవ్వాలని పిలుపునిచ్చారు ఒక ఉద్యమం లాగా ఇది రావాలి బెల్ట్ షాపుల మూసివేయాలని ప్రతి గ్రామంలో దండోరా వేయించండి అని కార్యకర్తలకు సూచించారు ప్రతి గ్రామంలో పదిమందితో ఒక కమిటీ వేయాలని ఈ పదిమందిలో నలుగురు మహిళలు ఉండేలా చూసుకోవాలని ఊరి పోలిమేర లోపల గంజాయి గాని తాగుడు గాని లేకుండా చేయడం ఈ కమిటీ యొక్క విధి అని సూచించారు
ప్రతి గ్రామంలో గ్రామ అభివృద్ధి కమిటీని ఏర్పాటు చేసుకోవాలిగ్రామాన్ని అభివృద్ధి చేసుకోవడానికి ప్రతి గ్రామంలో ఒక విలేజ్ డెవలప్మెంట్ కంపెనీ ఏర్పాటు చేసుకోవాలని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నియోజకవర్గ ప్రజలకు సూచించారు అభివృద్ధి కమిటీ ద్వారానే గ్రామంలో ఎటువంటి అభివృద్ధి చేయాలనే దానికి సంబంధించిన నిర్ణయాలు తీసుకోవాలని దానికి సంబంధించిన నిధుల సమకూర్చడం విషయాలు కూడా చర్చించాలని పేర్కొన్నారు విలేజ్ డెవలప్మెంట్ కమిటీల పనితీరును పరిశీలించడానికి ఆర్మూర్ నియోజకవర్గం 10 బస్సులలో వివిధ గ్రామాలకు చెందిన ముఖ్య నాయకులతో పాటు నేను కూడా వచ్చి పరిశీలిద్దామని నియోజకవర్గ ప్రజలకు తెలిపారు

# కొత్తూరు సుబ్బరాయుని ఆలయ అభివృద్ధికి 2లక్షల 52వేలు విరాళం..!

**ఆలయ ఈవో. యం.రామక్రిష్ణ.**

కొత్తూరు. డిసెంబర్ 27. జనవాహిణి న్యూస్. ప్రముఖ శైవ క్షేత్రం లక్షలాది మంది భక్తుల ఆరాధ్య దైవము పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామములో వెలసినది శ్రీ సుబ్రమణ్యేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి పనులకు మరియు అన్నదానము నిమిత్తము 2లక్షల యాభై రెండు వేలరూపాయలు భక్తులు విరాళంగా సమర్పించినట్లు ఆలయ ఇఓ.యం.రామక్రిష్ణ బుధవారం తెలుపారు. దేవస్థానము నందు భక్తుల సహాకారంతో నిర్మిస్తున్న మహా ప్రాకారమునకు విశాఖ పట్టణమునకు చెందిన కోమ్మనాపల్లి సత్యనారాయణ, నాగలక్ష్మిల కుమరుడు, కోడలు క్రిష్ణ చైతన్య, లక్ష్మి సుమిత్ర కుటుంబ సభ్యులు మహా ప్రాకార నిర్మాణమునకు 2 లక్షల రుపాయలు, అన్నదానమునకు 42 వేలు విరాళంగా ఆలయ అధికార సిబ్బంది ప్రదాన అర్చకులు నారాయణస్వామికి అందజేశారని, అదేవిధముగా తిమ్మాపురం వాసులు కర్నూలులో నివాసం ఉంటున్న కీఎఎ శ్రీ ఉండేల రామ



చంద్రారెడ్డి జ్ఞాపకార్థం ధర్మపత్ని ఉండేల ప్రమీలారెడ్డి 10వేల 116/-లు నిత్యాన్న దానమునకు విరాళంగా సమర్పించారని వారికి ఆలయ మర్యాదలతో అభిషేకములు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# విప్లవ కార్మిక సంఘం జి.ఎల్ .బి.కేస్ ను గెలిపించాలి




.మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం బాబు క్యాంప్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన సమావేశంలో ఏ.ఐ.ఎఫ్. టు.యు , ఐఎఫ్టియు నాయకులు మాట్లాడారు. ఈనెల 27వ తారీఖున జరిగే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలలో ఏ.ఐ.ఎఫ్.టీ.యు, ఐ.ఎఫ్.టి.యు బలపరుస్తున్న విప్లవ సంఘమైన జిఎల్బీజీకేఎస్ ను గెలిపించాలని కార్మికులను కోరారు. 2017లో జరిగిన ఎన్నికలలో గుర్తింపు సంఘముగా ఎన్నికైన టీబీజీకేఎస్ ఇచ్చిన హామీలనుమరిచిం దన్నారు.ప్రాతినిధ్యం వహించిన ఐ.ఎన్.టి యు.సి కార్మికుల సమస్యల,సంక్షేమం పట్ల ఆలోచించిన పాపాన పోలేదని తెలిపారువిప్లవ సంఘమైన జి.ఎల్.జి.బి.కే.ఎస్ ని గెలిపిస్తే కార్మికులకున్నా సమస్యలను పరిష్కరిస్తూ, వారి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తామని నాయకులు తెలిపారు. ముఖ్యంగా సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల బూర్జువా పార్టీలకు కొమ్ముకాస్తున్న సంఘాలను తరిమికొట్టాలని కార్మికులకు పిలుపునిచ్చారు.
ఈ సమావేశంలో ఐ ఎఫ్ టి యు జాతీయ కార్యదర్శి టి శ్రీనివాస్, జి ఎల్ బి కే ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కె విశ్వనాథ్ ఎస్ జి ఎల్ బి కే ఎస్ రాష్ట్ర నాయకులు ఏం పోషకాలు జి యల్ బి కే ఎస్ ఉపాధ్యక్షులు రామన్న డీజిల్ బి కే ఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎండి చాంద్ పాషా, నాయకులు ఎండి జాఫర్ టి శ్రీనివాస్ రెడ్డి చరణ్ రత్నం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# అటల్ బిహారీ ఆశయాలను సాధించండి

ఘనంగా వాజ్ పేయి జయంతి



ం..భారతరత్న, మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్ పేయి అందరికీ ఆదర్శం అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి అన్నారు.వాజ్ పేయి 99 వ జయంతి వేడుకలను స్థానిక రాంజీ గోండు ఆవాసంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఏమాజి మాట్లాడుతూ అటల్ బిహారీ వాజ్ పేయి నైతిక విలువలు కలిగిన రాజకీయం చేశారని అన్నారు. ఆయనను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కేశవ్ రెడ్డి, జిల్లా కార్యదర్శి గోవర్ధన్, సీనియర్ నాయకులు దూది ప్రకాష్, స్వామి,మోహన్, ఆకుల శంకర్, శ్రావణ్ కుమార్, నర్సింగ్, మహిళా మోర్చ నాయకురాలు కమల, కళ్యాణి, రాంజీ గోండు ఆవాసం నిర్వహకులు లక్ష్మి నారాయణ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్ టీయూసీని భారీ మెజారిటీతో గెలిపించాలి



...గోలేటి కైరిగూడ ప్రాజెక్టులో ఐ ఎన్ టి యు సి గేట్ మీటింగ్ లో ముఖ్య అతిథిగా కేంద్ర కమిటీ జాయింట్ సెక్రెటరీ బెల్లంపల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ ఐ ఎన్ టి సి బెల్లంపల్లి ఏరియా ఉపాధ్యక్షులు. పేరం శ్రీనివాస్ నాయకత్వంలో జరిగింది. నాయకులు మాట్లాడుతూ తెలంగాణ బొగ్గు గని సంఘం సింగరేణి సర్వనాశనం చేసిందని నాయకులు అవినీతి లంచగొండి విధానం కార్మికుల అనేక ఇబ్బందులు గురిచేసారని కార్మికుల హక్కుల సింగరేణి కాపాడుకోవాని అంటే 27 డిసెంబర్ గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఐ ఎన్ టి సి కి ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని నాయకులు మాట్లాడారు ఈ కార్యక్రమాల్లో నరేందర్ ఐ ఎన్ టి సి కేంద్ర కమిటీ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ. టీపీసీసీ ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరి స్వామి జిల్లా ఉపాధ్యక్షులు సూరం రవీందర్ గెల్లీ జయరాం యాదవ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహ్మద్ అఫ్జల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు. ఐ యెన్ టి సి ప్రాజెక్టు సెక్రటరీ, ఐఎన్టీయూసీ నాయకులు రామారావు, ప్రకాష్, టి ఎన్ టి యు సి నాయకులు మని రామ్ సింగ్, మల్లయ్య, గద్దల నారాయణ, రఫీ నాయకులు మాధవ్, ముద్రగడ వెంకటి, కన్నూరి వెంకటేష్, సదానందం, తదితరులు పాల్గొన్నారు

# కెనడా వెళ్లే విద్యార్థులకు మరో షాక్!

ఇకపై అలా కుదరకపోవచ్చు..

కెనడా వెళ్లే విద్యార్థులకు ఆ దేశం మరో షాక్ ఇవ్వబోతోంది. 2024 ఆ తర్వాత దేశంలోకి తాత్కాలిక విదేశీ ఉద్యోగుల ప్రవేశంపై పరిమితులు విధించే అవకాశం ఉందని కెనడా ఇమ్మిగ్రేషన్ మంత్రి మార్క్ మిల్లర్ తెలిపారు.
తాత్కాలిక విదేశీ ఉద్యోగుల భారీ ప్రవాహాన్ని పరిష్కరించడానికి వచ్చే ఏడాది ప్రారంభంలో పలు సంస్కరణలు చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు.కెనడాలో తలెత్తిన హౌసింగ్ సంక్షోభానికి విదేశీ విద్యార్థులు, తాత్కాలిక విదేశీ కార్మికులు పెద్ద సంఖ్యలో రావడానికి మధ్య సంబంధం ఉందని మిల్లర్ అభిప్రాయపడ్డారు. తాత్కాలిక ప్రాతిపదికన కెనడాలోకి ప్రవేశించిన వారి సంఖ్య ఆకాశాన్ని తాకిందన్నారు. అయితే తాను నిర్దిష్టంగా ఎవరినీ లక్ష్యంగా చేసుకోవడం లేదని చెప్పారు.
విద్యార్థుల రూపంలో..దేశంలో చాలా కాలంగా అస్థిరంగా ఉన్న తాత్కాలిక విదేశీ కార్మిక వ్యవస్థ వల్ల తలెత్తుతున్న పరిణామాలపై తాను దృష్టి పెట్టడానికి ప్రయత్నిస్తున్నట్లు మిల్లర్ పేర్కొన్నారు. తాత్కాలిక వ్యవసాయ కార్మికులు, పోస్ట్ గ్రాడ్యుయేట్ వర్క్ పర్మిట్‌లను పొందిన అంతర్జాతీయ విద్యార్థుల రూపంలో తాత్కాలిక విదేశీ కార్మికులు కెనడాలోకి ప్రవేశిస్తున్నట్లు తెలిపారు.

పెరుగుతున్న జనాభా

కెనడాలో జనాభా క్రమంగా పెరుగుతోంది. 2023 మూడో త్రైమాసికంలో ఆ దేశ జనాభా 4.3 లక్షలకుపైగా పెరిగిందని స్టాటిస్టిక్స్ కెనడా తన ఇటీవలి డేటాలో పేర్కొంది. ఇది వెల్లడైన వారం రోజుల్లోనే మిల్లర్ ఈ వ్యాఖ్యలు చేశారు. కెనడాలో 1957 తర్వాత ఓ త్రైమాసికంలో అత్యధిక జనాభా పెరుగుదల రేటు ఇదే. ఈ నివేదిక ప్రకారం.. కెనడాలో ప్రస్తుతం 4 కోట్లకుపైగా ప్రజలు నివసిస్తున్నారు. వీరిలో 3.13 లక్షల మంది



వలసదారులు ఉండటం గమనార్హం.కాగా విదేశీ విద్యార్థుల పట్ల కెనడా ప్రభుత్వం ఇదివరకే కఠిన నిర్ణయం తీసుకుంది. ఇతర దేశాల నుంచి కెనడాలో చదువుకునేందుకు వచ్చే విద్యార్థుల డిపాజిట్ మొత్తాన్ని భారీగా పెంచింది. ప్రస్తుతం ఆ మొత్తం 10వేల డాలర్లు (రూ.6.14లక్షలు) ఉండగా దాన్ని ట్రూడో ప్రభుత్వ 20,635 డాలర్లు (రూ.12.7లక్షల)కు పెంచింది. 2024 జనవరి 1 నుంచి ఈ నిబంధన అమల్లోకి వస్తుందని తెలిపింది.

# సంపాదకీయం

## సమస్యలను పట్టించుకోని పాలకులు !

'అచ్చే దిన్' అంటూ అశ చూపి, రెండుసార్లు అధికారంలోకి వచ్చిన బిజెపి మరోమారు అధికాంలోకి రావడమెలా అన్న వ్యూహంలో ఉంది. దక్షిణాదిలో కూడా పట్టు సాధించే క్రమంలో పావులు కదుపుతోంది.దేశ నిరుద్యోగ యువత ఆశలపై బిజెపి నీళ్లు చల్లింది. వారిని దగా చేసింది. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఇచ్చిన మీ హామీని గంగలో కలిపారు. ఇప్పటిదాకా ఎన్ని కోట్ల కొలువులు ఇచ్చారో చెప్పే దైర్యం మోడీ నేతృత్వంలోని సర్కార్‌కు లేకుండాపోయింది. ఉద్యోగావకాశాలు కల్పించకుండా పోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోటీపడుతున్నాయి. రాష్ట్రాలు,కేంద్రం ఇప్పటి వరకు ఎన్ని కొలువులు ఇచ్చిందో లెక్క చెప్పడం లేదు. దేశంలోని నిరుద్యోగ యువతకు కేంద్ర ప్రభుత్వం ఏంచేసిందో చెప్పాలని ఆయా రాష్ట్రాల్లో ఉన్న ప్రాంతీయ పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. కానీ తమ రాష్ట్రంలో ఏ మేరకు నిరుద్యోగులను ఆదుకు న్నారో చెప్పలేక పోతున్నారు. కొత్త ఉద్యోగాలు దేవుడెరుగు...ఉన్న ఉద్యోగాలనే మోడీ ప్రభుత్వం తొలగి స్తోందన్నది నూటికి నూరుపాళ్లు నిజం. ఉపాధి అవకాశాల్లో బిజెపి వైఫల్యాలను తీవ్రస్థాయిలో నిరుద్యోగులు నిరసిస్తూనే ఉన్నారు. అదే సమయంలో ఉపాధి కల్పనలో రాష్ట్ర ప్రభుత్వలు కూడా నిర్లక్ష్యం చేస్తున్నాయి. ప్రజలను తప్పుదారి పట్టించడానికే ఎప్పటికప్పుడు మసిపూసి మారేడుకాయ చేస్తున్నారు. దేశంలో అనేకానేక సమస్యలు ఉన్నా ఇప్పుడు చర్చ అంతా అవసరం లేని రాజకీయ సమస్యలపైనే సాగుతోంది. కోర్టుల్లోకూడా అనేకానేక కేసులు పెండింగ్‌లో ఉన్నా తక్షణ సమస్యగా బెంచ్ ముందుకు ఇలాంటివి వచ్చి చేరుతున్నాయి. ఇది వ్యవస్థాగత లోపమా లేక పాలకుల కుట్రనో ఆర్థం కావడం లేదు. దేశంలో నిరుద్యోగం తాండవిస్తోంది.



మరోమారు కరోనా మహమ్మారి హెచ్చరికలతో ఇక మరింత ఉపద్రవం ఏర్పడనుందన్న భయాలు మొదలయ్యాయి. నిత్యావసర వస్తువుల ధరలు ఇప్పటికే దాడిచేస్తున్నాయి. ఉత్పత్తిరంగాలకు చేయూత లేకుండా పోయింది. యధారాజా తథా ప్రజా అన్న తీరులో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల నుంచి కొత్తగా పన్నులు ఎలా రాబట్టవచ్చే అన్న ఆలోచనలో ఉన్నాయి. పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధరలు దక్కడం లేదు. పండించిన ధాన్యం కొంటారన్న భరోసా లేదు. కేంద్రరంగ సంస్థలను ఇష్టం వచ్చినట్లు గా అమ్మేసే కార్యక్రమం జోరుగా సాగుతోంది. మూతపడ్డ పరిశ్రమల సంగతి సరేసరి. మోడీ ప్రభుత్వరంగ సంస్థలను తెగనమ్ముతున్న తీరు తిరోగమన చర్యగానే చూడాలి. అంతేగాకుండా అసమర్థ విధానంగా కూడా చూడాలి. విశాఖ ఉక్కు లాంటి సంస్థలను తెగనమ్మడం పాడియావు పొదుగును కోయడం తప్ప మరోటి కాదు. కొత్త ఉద్యోగాల నియామకాల మాట దేవుడెరుగు కానీ ఉన్న ఉద్యోగులకు విఆర్‌ఎస్ ఇచ్చి ఇంటికి పంపేస్తున్నారు. ఉద్యోగాలను ఊడగొట్టిన పాపంలో పాలకుల ఆలోచన అంతా ఒకే విధంగా ఉంటోంది. కేవలం కార్పోరేట్ కంపెనీలను ప్రోత్సహిస్తున్న తీరు కారణంగా చిన్న కంపెనీలు అనేకం మూత పడ్డాయి. వారికి సరైన ప్రోత్సాహం దక్కడం లేదు. బ్యాంకుల కొర్రీల కారణంగా స్వయం ఉపాధి చేపట్టాల నుకున్న వారు సైతం వెనక్కి తగ్గుతున్నారు. దీనికి తోడు జివెస్టీ దాడి విపరీతంగా ఉంటోంది. ప్రభుత్వం అంటే పన్నుల వసూళ్లు తప్ప మరోటి కాదన్న రీతిలో పాలనా వ్యవహారాలు సాగుతున్నాయి. పన్నులతో అభివృద్ధి కార్యక్రమాలు పక్కకు పోయాయి. ప్రజలను ఓటుబ్యాంక్‌గా చేసుకుని కార్యక్రమాలు రూపొంది స్తున్నారు. రాజకీయ కోణాల్లో అనేక కేసులను తెరపైకి తేవడం...ఎన్నికల ముందు జిమ్మిక్కులు చేయడం అలవాటు చేసుకున్నారు. చంద్రబాబుపై కేసులు కూడా ఇలాంటివే. రాజకీయ కక్ష తీర్చుకునే ప్రయత్నం జరిగిందే తప్ప ఇలాంటి కేసులతో కోర్టుల్లో అత్యవసర విచారణల పేరుతో ప్రధాన సమస్యలను పక్కదారి పట్టించే ప్రయత్నాలు ఎప్పటినుంచో జరుగుతూనే ఉన్నాయి. రాజకీయపరమైన కేసులే ఇప్పుడు ప్రధాన సమస్యలుగా చిత్రీకరిస్తున్నారు. ఇలాంటి సమస్యలను ఎవరికి వారు ప్రతిష్టగా తీసుకుని ముందుకు సాగుతు న్నారు. దీంతో అసలు సమస్యలు పక్కకు పోతున్నాయి. ప్రభుత్వాలను గుప్పిట్లో పెట్టుకున్న నేతలు ప్రజల సమస్యను పక్కదారి పట్టించేందుకు ఇలాంటి సమస్యల పై ప్రధానంగా దృష్టి సారిస్తాయని ఎన్నో సందర్భా ల్లో రుజువు చేశారు. దీంతో ప్రజలను కూడా మానసికం గా ఇటువైపు దృష్టి సారించేలా చేస్తున్నారు.ప్రభుత్వ రంగ పరిశ్రమలను ఇష్టం వచ్చినట్లుగా అమ్మకానికి పెట్టి, అది దేశహితం కోసమే అన్న రీతిలో ప్రచారం చేపట్టారు. ఈ క్రమంలో దేశాన్ని మార్గనిర్దేశం చేయాల్సిన పాలకులు ఎన్నికలు, ఎన్నికలకు మధ్య ఆకర్శణీ యమైన పథకాలతో ముందుకు సాగుతున్నారు. ఒక ఎన్నిక నుంచి మరోఎన్నిక అన్నతీరులో పాలన సాగుతోంది. కేంద్రం దారిలోనే అన్ని రాష్ట్రాల్లో పాలన ఉంది. ఇన్నాళ్లు ఉద్యోగ అవకాశాలు ఇచ్చిన అనేక కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలను బలోపేతం చేసి మరి కొందరికి ఉపాధి కల్పించాల్సిన కేంద్రం ప్రైవేటు పరం చేస్తూ ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు ఉద్యోగావ కాశాలను దెబ్బతీస్తున్నారు. ఎన్నికలు వచ్చినప్పు డల్లా సమస్యలను పక్కదారి పట్టించి ప్రజల దృష్టిని మరలుస్తున్నారు. అలాగే ఇప్పుడు కరోనా కొత్త వేవ్ కారణంగా కూడా ప్రజల మనసంతా ప్రాణాలు కాపాడుకోవడమెలా అన్న దానిపై ఉంటోంది. ఇది కూడా ప్రభుత్వాలకు కలసివచ్చే అంశంగా చూడాలి. ఇకపోతే ప్రభుత్వాలు తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడా నికి, అన్నిరంగాల్లో ప్రగతిపథంలో దూసుకెళ్తున్నట్లుగా అబద్దాల ప్రచారంలో ముందుంటున్నాయి. దీనికి చిత్తశుద్దితో పనిచేయాలన్న సంకల్పం లేకపోవడమే కారణంగా చూడాలి. ధాన్యం ఉత్పత్తిలో స్వాలంబన సాధించినా దేశంలో పేదరికాన్ని, నిరుద్యోగాన్ని తొలగించడంలో విఫలం అవుతున్నారు. ఎందుకంటే దేశంలె నేటికీ అనేక మంది పేదలు ఇంకా ఆకలితో అలమటిస్తూనే ఉన్నారు. చరిత్రలోనే రికార్డు స్థాయికి ధాన్యం ఉత్పత్తిని అన్నదాతలు ఉత్పత్తి చేస్తున్నా.. వారికి మద్దతు ధరలు కూడా దక్కకుండా చేస్తున్నార న్నారని అన్నదాతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కనీవినీ ఎరుగని ఆర్థిక సంక్షోభంతోపాటు, ప్రజలు లేవనెత్తుతున్న ప్రశ్నలకు సమాధానాలు చెప్పుకోలేక సిగ్గుమాలిన రాజకీయాలు చేస్తున్నారు.ప్రజాస్వామ్యం లో ప్రజలు అప్రమత్తంగా లేనంత కాలం ఇలాంటి రాజకీయాలే నడుస్తాయి. ఎవరు అధికారంలోకి వచ్చినా తమకు అనుకూలంగా ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేసుకుంటారని గమనించాలి

---

### శేరిలింగంపల్లి పరిధిలో అనుమతి లేని

# అక్రమ నిర్మాణాలు

- టౌన్ ప్లానింగ్ అధికారులతో మాట్లాడుకున్నాం..
- ఏమి రాసుకుంటారో రాసుకోండి విలేకరులతో నిర్మాణదారుల బెదిరింపులు.
- జోనల్ కార్యాలయానికి కూతవేటు దూరంలో సుప్రీమ్ స్టూడియో లైన్ రోడ్ లో ఎన్ని అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు.



శ్రీరామ్ నగర్ 'సి' బ్లాక్ లో 100 గజాలలో అనుమతి లేని ఆరు అంతస్తుల నిర్మాణం



సుప్రీమ్ స్టూడియో లైన్ లోని అనుమతి లేని నిర్మాణాలు.



శేర్లింగంపల్లి. డిసెంబర్ 28. ఒక ప్రక్క రాష్ట్ర ప్రభుత్వం నగరంలోని అనుమతులు లేని అక్రమ నిర్మాణాలు జరగకుండా చూడాలని, అలాంటి నిర్మాణా లపై ఆదిలోనే కూల్చివేతలు చేపట్టి , నిర్మాణదారులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని హెచ్చరిస్తున్నా, అధికారులు మాత్రం పెద్ద ఎత్తున ఆమ్యామ్యాలకు అలవాటు పడి అనుమతుల్లేని నిర్మాణాలు పూర్తయ్యే వరకు అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. ప్రశ్నించిన విలేకరులను సైతం బెదిరింపులకు పాల్పడుతున్నారంటే దీన్నిబట్టే అర్థం చేసుకోవచ్చు వాళ్లకు టౌన్ ప్లానింగ్ అధికారులకు మధ్య ఉన్న ఒప్పందం ఏ స్థాయిలో ఉంది అనేది. నగర స్థాయి జి.హెచ్.ఎం.సి ఉన్నతాధికారులు స్పందించి అనధికార నిర్మాణాలను తక్షణమే కూల్చివేయాలని హెచ్చరికలు జారీ చేసినప్పటికీ అప్పటికే నిర్మాణదారులతో డీల్ కుదుర్చుకోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో తూతు మంత్రంగా కూల్చివేతలు చేపట్టి చేతులు దులుపుకుంటున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు అక్రమ నిర్మాణాలపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

---

# రావమ్మ మహాలక్ష్మీ..రావమ్మా!

### - షర్మిల కోసం కాంగ్రెస్ నేతల ఆరాటం- కాంగ్రెస్ రాజకీయాల్లో ఇప్పడుంతా ఇదే చర్చ

విజయవాడ,డిసెంబ్27 ఎపి రాజకీయాల్లో ఇప్పుడు కాంగ్రెస్ హాట్ టాపిక్‌గా మారింది. దీనికితోడు కాంగ్రెస్ నేతలు ఢిల్లీలో మకాం వేశారు. నిజానికి ఎపి కాంగ్రెస్‌లో సమర్థ నేత లేదా, గట్టి నాయకుడు లేడనే చెప్పాలి. తెలంగాణలో అధికాంలోకి వచ్చాక ఇప్పుడు ఎపిలోనూ అధికారం సాధించడమెలా అన్న చర్చ సాగుతోంది. ఈ క్రమంలో వైఎస్ షర్మిల కాంగ్రెస్‌లో చేరుతారని, ఆమె పిసిసి చీఫ్ అవుతారని ప్రచారం సాగుతోంది. కర్ణాటక, తెలంగాణలో గెలుపు తర్వాత దక్షిణాదిన బలం పెంచు కోవాలని కాంగ్రెస్ హైకమాండ్ భావిస్తోంది. పదేళ్ల తర్వాత ఆంధ్రప్రదేశ్‌పైనా ఫోకస్ చేస్తోంది. ఏపీ కాంగ్రెస్ నేతలతో అధిష్టానం సమావేశం ఉద్దేశ్యం కూడా ఇదేనని అంటున్నారు. వచ్చే ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించనున్నారు. అసలు.. ఏపీ రాజకీయాలపై షర్మిల ఆలోచన ఏంటన్నది తెలియాల్సి ఉంది. తన అన్న జగన్‌కు వ్యతిరేకంగా షర్మిల రాజకీయం చేస్తారా అన్నది చూడాలి. ఆమె అక్కడ అధికా జగన్‌ను ఢీకొంటారా అన్న చర్చ సాగుతోంది. ఇదిలావుంటే.. వైయస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల భవిష్యత్ ఎంటన్నది ఆసక్తిగా మారుతోంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాంటి కండిషన్స్ లేకుండా కాంగ్రెస్‌కు మద్దతిచ్చి బరి నుంచి తప్పుకున్నారు. అయితే..



అంతకుముందు కాంగ్రెస్‌లో వైఎస్‌ఆర్‌టిపి విలీనంపై పలుమార్లు చర్చలు జరిగినా ఫలించలేదు. కానీ.. సార్వత్రిక ఎన్నికల వేళ షర్మిల టాపిక్ మరోసారి తెరపైకి వస్తోంది. షర్మిల పొలిటికల్ ఫ్యూచర్‌పై.. ఆమె ఏం ఆలోచిస్తున్నారనే అంశాలపై జోరుగా చర్చలు సాగుతున్నాయి. ఈ క్రమంలోనే.. ఇవాళ ఢిల్లీలో జరగనున్న ఏపీ కాంగ్రెస్ నేతలతో హైకమాండ్ చర్చల్లో షర్మిల ఎపిసోడ్‌పై ఫోకస్ చేసే అవకాశం ఉంది. నిజానికి.. గతంలో కాంగ్రెస్‌తో జరిపిన చర్చల సమయంలోనే పార్టీని విలీనం చేసి.. ఏఐసీసీలో కీలక పదవిని షర్మిల ఆశించినట్లు తెలిసింది. దానికి తగ్గట్లుగానే.. తెలంగాణ ఎన్నికలు ముగిసిన తర్వాత ఏపీపై ప్రత్యేక దృష్టి పెట్టి షర్మిలను రంగంలోకి దింపాలని కాంగ్రెస్ అధిష్టానం యోచిస్తోంది. నిజానికి తెలంగాణలో విజయం తర్వాత ఏపీపై కాంగ్రెస్ హైకమాండ్ ఫోకస్ పెంచింది. ఏపీలోనూ పుంజుకుని పునరుత్తేజం వచ్చేలా కృషి చేయాలని కాంగ్రెస్ అధిష్ఠానం భావిస్తోంది. ఆ దిశగా పయనించేందుకు ఏపీ కాంగ్రెస్ నేతలతో మంతనాలు జరుపుతోంది. ఇప్పటికే.. ఏపీ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్‌గా మాణిక్కం ఠాకూర్‌కు బాధ్యతలు అప్పగించింది. తెలంగానలో పరా÷-టీ విజయానికి కృషి చేసిన ఠాకూర్ ఇక్కడా పావులు కదిపే అవకాశం ఉంది. ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే, రాహుల్ నేతృత్వంలో జరగనున్న ఏపీ కాంగ్రెస్ నేతల సమావేశంలో.. వచ్చే ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించనున్నారు. ఏపీలో కాంగ్రెస్ బలోపేతం, ఇండియా కూటమి పొత్తులు, చేరికల అంశాలపైనా అధిష్ఠానం కీలక నిర్ణయాలు తీసుకోనుంది. అదేసమయంలో.. వైఎస్ షర్మిల చేరికపై క్లారిటీ రానున్నట్లు ప్రచారం జరుగుతోంది. షర్మిల చేరికపై హై కమాండ్ నిర్ణయం తీసుకుంటుందని. షర్మిల కూడా ఇంటర్నల్‌గా కాంగ్రెస్ అధిష్టానానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు టాక్ నడుస్తోంది. దాంతో.. షర్మిలకు కీలక బాధ్యతలు అప్పగించాలన్ననిర్ణయానికి హైకమాండ్ వచ్చినట్లు సీనియర్ కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు.

---

# మానవజాతికి మేలు చేసిన సర్ లూయిస్ పాశ్చర్

### టీకాలతో వ్యాధులను దూరం చేసిన మహానుభావుడు

న్యూఢిల్లీ,డిసెంబ్27

సర్ లూయిస్ పాశ్చర్... మానవజాతికి గొప్ప మేలు చేసిన జీవ శాస్త్రవేత్త. నేడు మనం చిన్న పిల్లలకు కలరా, మశూచి, పోలియో రాకుండా ముందుగానే వేయిస్తున్న 'టీకాలు' ఆ మహానుభావుని ఆలోచనే. వ్యాధి వచ్చినప్పటి కంటే రాకుండా తీసుకోనే జాగ్రత్తలే మేలని ముందుగా 'వ్యాక్సినేషన్' ద్వారా వ్యాధులను రాకుండా ముందుగానే కట్టడి చేయవచ్చని సూచించాడు. అంతేకాదు వ్యాధి సోకినా దానిని నియంత్రించి, రూపుమాపే మందులను కూడా కనుగొనేందుకు మార్గం చూపించాడు. లూయీ పాశ్చర్ డిసెంబరు 27, 1822లో జన్మించిన ప్రముఖ ఫ్రెంచి జీవ శాస్త్రవేత్త. వ్యాధులకు కారణం సూక్ష్మక్రిములను కనుగొని రోగ నివారణకు పాశ్చర్ బాటలు వేశారు. టీకాల ఆవిష్కారానికి ఇతడు ఆద్యుడు. మొదటి సారిగా రేబీస్ వ్యాధి కోసం టీకాను తయారు చేశాడు. రాబర్ట్ కోచ్, ఫెర్డినాండ్ కాన్తో పాటు జీవశాస్త్ర వ్యవస్థాపక త్రయంలో ఒకరు. పాలద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టే పద్ధతిని ప్రవేశ పెట్టిన వ్యక్తిగా సుపరిచితుడు. ఈ పద్ధతిని నేడు 'పాశ్చరైజేషన్' అంటారు. రేబీస్ అనేది వైరస్ ల వల్ల కలిగే ఓ భయంకరమైన వ్యాధి. అది కుక్కల నుండి మనుషులకి సోకుతుంది. ఈ వైరస్ బాక్టీరియాల కన్నా అతి చిన్నదైన వస్తువు. కనుక పాశ్చర్ వాడిన సూక్ష్మదర్శినిలో ఇది కనిపించ లేదు. ఆ వైరస్ వ్యాధితో కేంద్ర నాడీ వ్యవస్థ పై ప్రభావితం చేస్తుంది. పాశ్చర్ ఆ వ్యాధి సోకిన జంతువుల వెన్నుపాము నుంచి ద్రవం సంగ్రహించి, వివిధ పద్ధతుల చేత ఆ ద్రవం రోగ తీవ్రతని క్షీణపరిచి, ఆ ద్రవాన్ని తిరిగి కుక్కల మీదకి ఎక్కించి రేబీస్ కి వాక్సీన్ ని రూపొందించారు. కోళ్లకు వచ్చే కలరా వంటి పారుడు వ్యాధిపై పరిశోధన జరిపి వ్యాధి కారకాలైన సూక్ష్మజీవులను బలహీనపరచి ఇతర కోళ్ళకు ఎక్కించి వాటిలో రోగనిరోధక శక్తి పెరిగి తర్వాత కాలంలో రోగం రాకుండా రక్షిస్తుందని నిర్ణయానికి వచ్చారు. 1870 దశాబ్దంలో టీకా పద్ధతులను పశువులలో వచ్చే ఆంత్రాక్స్ వ్యాధి మీద ప్రయోగించాడు.ఈ విధంగా కొన్ని ప్రాణాంతక వ్యాధులకు సూక్ష్మక్రిములు కారణాలన్న విషయాన్ని నిరూపించాడు. అందువలన మనిషులు గాని, జంతువులు గాని అంటు వ్యాధితో మరణిస్తే ఆ శవాన్ని దహనం చేయాలని చెప్పారు. భూమిలో పాతిపెడితే శరీరంలోని క్రిములు బయటకు వచ్చి వాటివలన ఇతరులకు ఆ వ్యాధులు వ్యాపిస్తాయని వివరించాడు.పాశ్చర్ తన పూర్తి జీవితాన్ని శాస్త్ర పరిశోధనలకు అంకితం చేశారు. సంకల్ప బలం, నిరంతర శ్రమతో విజయాన్ని సాధించవచ్చని పాశ్చర్ విశ్వాసం. పాశ్చర్



సూక్ష్మ జీవశాస్త్రంలో అత్యుత్తమ గౌరవమని పిలిచే లీవెన్ హాక్ బహుమతిని 1895లో పొందాడు.

---

# కోర్సులపై UGC కీలక హెచ్చరిక




ఢిల్లీ: మాస్టర్ ఆఫ్ ఫిలాసఫ కోర్సులపై యూనివర్సిటీ గ్రాండ్స్ కమీషన్(యూజీసీ) కీలక హెచ్చరిక జారీ చేసింది. ఎంఫిల్ కు ఎలాంటి గుర్తింపు లేదని యూజీసీ కార్యదర్శి మనీష్ ఆర్.జోషి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పలు యూనివర్సిటీలు ఇచ్చే ఎంఫీల్ ప్రోగ్రామ్‌కు ఎటువంటి గుర్తింపు లేదని యూజీసీ వెల్లడించింది.ఎంఫీల్ ను రద్దు చేసినప్పటికీ కొన్ని యూనివర్సిటీలు అందిస్తున్నందున విద్యార్థులు ఎవరూ చేరవద్దని పేర్కొంది. యూజీసీ మార్గదర్శకాలను అనుసరించి 2023-2024 విద్యా సంవత్సరంలో ఎంఫీల్ అడ్మిషన్లు నిలిపిలి వేయాలని ఆదేశించినట్లు తెలిపారు. 2022 నాటి యూజీసీ నిబంధనలను గుర్తు చేస్తూ.. ఎంఫీల్ కు గుర్తింపు లేదని యూజీసీ బుధవారం అధికారిక నోటిఫికేషన్ విడుదల చేసింది.




## కెనరా బ్యాంక్ ఏఎంసీ పబ్లిక్ ఆఫర్

%కెనరా బ్యాంక్ తన అనుబంధ సంస్థ అయిన కెనరా రొబెకో అసెట్ మేనేజ్మెంట్ కంపెనీని స్టాక్ ఎక్స్ఛేంజీలో లిస్ట్ చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు బ్యాంక్ ఇవాళ ఓ పత్రికా ప్రకటన విడుదల చేసింది.అన్ని అంశాలను మదింపు చేసిన తరవాత సంబంధిత ప్రతాలను త్వరలోనే రెగ్యులేటరీ సంస్థలకు దాఖలు చేస్తామని అన్నారు. ఇప్పటి వరకు నాలుగు మ్యూచువల్ ఫండ్ కంపెనీలు ప్రైమరీ మార్కెట్‌కు వచ్చాయి. హెచ్‌డీఎఫ్‌సీ ఏఎంసీ, నిప్పాన్ లైఫ్ ఇండియా ఏఎంసీ, యూటీఐ అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ, ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ఏఎంసీ తరవాత కెనరా రొబెకో ఏఎంసీ ప్రైమరీ మార్కెట్‌కు రానుంది.

CANARA ROBECO Mutual Fund

## ఎస్‌బీఐ ఫిక్స్‌డ్ డిపాజిట్ కొత్త వడ్డీ రేట్లు - ఇలా ఉన్నాయి




మరి కొన్ని రోజుల్లో న్యూ ఇయర్ రాబోతోంది.. అంతకంటే ముందు 'స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా' తన కస్టమర్లకు గుడ్ న్యూస్ చెప్పింది. ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను పెంచుతూ..అవన్నీ ఈ రోజు (డిసెంబర్ 27) నుంచి అమలులోకి రానున్నట్లు వెల్లడించింది. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు ఈ కథనంలో తెలుసుకుందాం.దేశంలో అతిపెద్ద గవర్నమెంట్ బ్యాంక్ అయిన %వాదీ×% తాజాగా కొత్త వడ్డీ రేట్లను ప్రకటించింది. ఈ కొత్త వడ్డీ రేట్లు రూ.2 కోట్లలోపు ఫిక్స్‌డ్ డిపాజిట్లకు వరిస్తాయని ఎస్‌బీఐ వెల్లడించింది.

కొత్త వడ్డీ రేట్లు7 రోజుల నుంచి 45 రోజులకు - 3.50 శాతం46 రోజుల నుంచి 179 రోజులకు - 4.75 శాతం
180 రోజుల నుంచి 210 రోజులు - 5.75 శాతం211 రోజుల నుంచి 1 సంవత్సరం కంటే తక్కువ - 6 శాతం
1 సంవత్సరం నుంచి 2 సంవత్సరాల కంటే తక్కువ - 6.80 శాతం
2 సంవత్సరాల నుంచి 3 సంవత్సరాల కంటే తక్కువ - 7.00 శాతం
3 సంవత్సరాల నుంచి 5 సంవత్సరాల కంటే తక్కువ - 6.75 శాతం
5 సంవత్సరాలు %ఢ% 10 సంవత్సరాల వరకు - 6.50 శాతంసీనియర్ సిటిజన్స్ ఎస్‌బీఐ ఫిక్స్‌డ్ డిపాజిట్ రేట్లు7 రోజుల నుంచి 45 రోజులకు - 4 శాతం
46 రోజుల నుంచి 179 రోజులకు - 5.25 శాతం180 రోజుల నుంచి 210 రోజులకు - 6.25 శాతం211 రోజుల నుంచి 1 సంవత్సరాల లోపు - 6.5 శాతం
1 సంవత్సరం నుంచి 2 సంవత్సరాల లోపు - 7.30 శాతం
2 సంవత్సరాల నుంచి 3 సంవత్సరాల లోపు - 7.50 శాతం
3 సంవత్సరాల నుంచి 5 సంవత్సరాల లోపు - 7.25 శాతం

# మహీంద్రాథార్ పేరు మారనుందా..?

## కొత్త పేరు ఏదంటే!

దేశీయ మార్కెట్లో అత్యంత ప్రజాదరను పొందిన 'మహీంద్రా థార్' (%మీఘప్త్రఅఅ౬తీఘుష్ఘుతీ%) 5 డోర్ వేరియంట్ రూపంలో విడుదలకు సిద్దమవుతున్న సంగతి తెలిసిందే.

అయితే కంపెనీ ఈ కారు పేరుని మార్చున్నట్లు సమాచారం. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

మహీంద్రా అండ్ మహీంద్రా కంపెనీ థార్ %ాఖఎ% కొత్త పేరు కోసం ట్రేడ్‌మార్క్ దాఖలు చేసింది. ఇందులో 'సెంచూరియన్, కల్ట్, గ్లాడియస్, రెక్స్, రోక్స్, సవన్నా, ఆర్మడ' అనే ఏడు పేర్లు ఉన్నట్లు తెలుస్తోంది. ఇందులో 'ఆర్మడ' అనేది మహీంద్రా కంపెనీకి చెందిన 1993 నుంచి 2001 మధ్య అమ్ముడైన కారు అని తెలుస్తోంది.

మహీంద్రా థార్ 5 డోర్ మోడల్ దాని 3 డోర్స్ వెర్షన్ కంటే కూడా పరిమాణంలో పెద్దదిగా ఉంటుంది. డిజైన్ పరంగా 3 డోర్ థార్ మాదిరిగా ఉన్నప్పటికీ.. ఫీచర్స్ పరంగా కొంత అప్డేట్ పొందినట్లు



తెలుస్తోంది. థార్ 5 డోర్ %ాఖఎ% టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, ఫ్రంట్ ఆర్మ్ రెస్ట్, సన్‌రూఫ్, రియర్ పార్కింగ్ కెమెరా, పిల్లర్ మౌంటెడ్ గ్రాబ్ హ్యాండిల్ వంటి వాటితో పాటు %ాణాూా% వంటి అడ్వాన్స్‌డ్ టెక్నాలజీని కలిగి ఉండనున్నట్లు సమాచారం.

ఇదీ చదవండి:
అప్పుడు ఆస్తి పోగొట్టుకున్నాడు.. ఇప్పుడు రూ.37000 కోట్ల సామ్రాజ్యం..

అనేక సార్లు టెస్టింగ్ సమయంలో కనిపించిన మహీంద్రా థార్ 5 డోర్ మోడల్ 2.2 లీటర్ %ఎఝఒ% డీజిల్ ఇంజిన్, 2.0 లీటర్ %ఎఖశ్రీశ్రీఅశీఅ% పెట్రోల్ ఇంజిన్లను పొందుతుంది. ఇంజిన్లు 6 స్పీడ్ మ్యాన్యువల్ లేదా ఆటోమాటిక్ ట్రాన్స్‌మిషన్ ఆప్షన్లలో లభించే అవకాశం ఉంది.

మహీంద్రా థార్ 5 డోర్ మోడల్ 2024లో లాంచ్ అవుతుందని సమాచారం, అయితే ఎప్పుడు లాంచ్ అవుతుందనేది కంపెనీ స్పష్టంగా వెల్లడించలేదు. ధరలు, బుకింగ్స్ వంటి వివరాలతో పాటు డెలివరీలకు సంబంధించిన విషయాలు కూడా లాంచ్ సమయంలోనే అధికారికంగా వెల్లడవుతాయి.




# ఫేర్‌వెల్ సిరీస్‌లో డీన్ ఎల్గర్ సెంచరీ

డీన్ ఎల్గర్ సెంచరీ
శార్దూల్ ఠాకూర్ బౌలింగ్‌లో ఫోర్ బాది వంద పరుగులు పూర్తి చేసుకున్న సౌతాఫ్రికా ఓపెనర్ డీన్ ఎల్గర్.టెస్టుల్లో అతడికి ఇది 14వ సెంచరీ. టీమిండియాతో సిరీస్ తర్వాత రిటైర్ కానున్న ఎల్గర్.32 ఓవర్లలో సౌతాఫ్రికా స్కోరు: 125/3ఎల్గర్ 76, డేవిడ్ బెగిడింగ్హాం ఆరు పరుగులతో క్రీజులో ఉన్నారు.30.2: మూడో వికెట్ కోల్పోయిన సౌతాఫ్రికా
బుమ్రా బౌలింగ్‌లో కీగాన్ పీటర్సన్ బౌల్డ్ అయ్యాడు. రెండు పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద పెవిలియన్ చేరాడు.రెండో వికెట్ కోల్పోయిన సౌతాఫ్రికా28.6: బుమ్రా బౌలింగ్లో టోనీ డి జోర్జి(28) యశస్వి జైస్వాల్‌కు క్యాచ్ ఇచ్చి అవుటయ్యాడు. దీంతో సౌతాఫ్రికా రెండో వికెట్ కోల్పోయింది. సౌతాఫ్రికా స్కోరు: 104-2(28). ఎల్గర్, కీగాన్ పీటర్సన్ క్రీజులో ఉన్నారు.28: వంద పరుగుల మార్కు అందుకున్న సౌతాఫ్రికా
ఎల్గర్ 65, టోనీ 24 పరుగులతో క్రీజులో ఉన్నారు. స్కోరు: 100-1ఎల్గర్ అర్ధ శతకం.. స్కోరు: 91-1(24)
22.6: శార్దూల్ ఠాకూర్ బౌలింగ్‌లో సింగిల్ తీసి హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న ఎల్గర్.అర్ధ శతకానికి చేరువైన ఎల్గర్
లంచ్ బ్రేక్ తర్వాత సౌతాఫ్రికా బ్యాటర్లు కాస్త వేగం పెంచారు. 22 ఓవర్లు ముగిసే సరికి ఎల్గర్ 45, టోని 23 పరుగులతో క్రీజులో ఉన్నారు.
49-1ఏ లంచ్‌బ్రేక్
భోజన విరామ సమయానికి సౌతాఫ్రికా 16 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 49 పరుగులు చేసింది. టీమిండియా కంటే 196 పరుగులు వెనుకబడి ఉంది. ప్రస్తుతం డీన్ ఎల్గర్ 29, టోని 12 పరుగులతో క్రీజులో ఉన్నారు. ఇక సిరాజ్ బౌలింగ్లో మార్క్రమ్ తొలి వికెట్‌గా వెనుదిరిగిన విషయ తెలిసిందే. ఈ క్రమంలో ఎల్గర్, టోనీ ఆచితూచి ఆడుతున్నారు.పది ఓవర్లలో సౌతాఫ్రికా స్కోరు: 33/1

# 5 పరుగులకే 7 వికెట్లు.. కట్‌చేస్తే..

## ఉత్కంఠ విజయంతో షాకిచ్చిన పెర్త్ స్కాచర్స్..



ఆస్ట్రేలియాలో జరుగుతున్న బిగ్ బాష్ లీగ్ 15వ మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగుతోంది. పెర్త్ స్టేడియం వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో మెల్‌బోర్న్ రెనెగేడ్స్, పెర్త్ స్కాచర్స్ తలపడ్డాయి.

మెల్‌బోర్న్ జట్టు కెప్టెన్ నిక్ మాడిసన్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్నాడు. అందుకు తగ్గట్టుగానే ఇన్నింగ్స్ ప్రారంభించిన పెర్త్ స్కాచర్స్ జట్టుకు శుభారంభం లభించలేదు.

తొలి ఓవర్ 5వ బంతికి ఓపెనర్ జాక్ క్రాలీ (1), ఆ తర్వాత కూపర్ కొన్నోలీ (0) అవుటయ్యాడు. 4 పరుగులకే 2 వికెట్లు కోల్పోయిన పెర్త్ స్కాచర్స్ జట్టును కెప్టెన్ ఆరోన్ హార్డీ, జోష్ ఇంగ్లిస్ ఆదుకున్నారు.

మూడో వికెట్‌కు హార్డీ (57), జోష్ ఇంగ్లిస్ (64) సెంచరీ భాగస్వామ్యం నెలకొల్పారు. ఆ తర్వాత లారీ ఎవాన్స్ 24 పరుగులు చేసింది. కాగా, జట్టు మొత్తం 150 పరుగుల మార్కును దాటింది.కవలం 5 పరుగులకే 7 వికెట్లు పతనం..16 ఓవర్లలో 155 పరుగుల మార్కును దాటిన పెర్త్ స్కాచర్స్ జట్టు భారీ స్కోర్ చేస్తుందని భావించారు. కానీ, డెత్ ఓవర్లలో మెరుపు బౌలింగ్ ఎటాక్ నిర్వహించిన మెల్ బోర్న్ రెనెగేడ్స్ బౌలర్లు బ్యాక్ టు బ్యాక్ వికెట్లు పడగొట్టారు.

దీంతో పెర్త్ జట్టు 5 పరుగులకే 7 వికెట్లు కోల్పోయింది. దీంతో పెర్త్ స్కాచర్స్ జట్టు 19.4 ఓవర్లలో 162 పరుగులకు ఆలౌటైంది.

**మ్యాచ్ గెలిచిన పెర్త్ స్కాటర్స్..**
పెర్త్ స్కాటర్స్ ఇచ్చిన 163 పరుగుల సులువైన లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన మెల్‌బోర్న్ రెనెగేడ్స్‌కు శుభారంభం అందినా మిడిల్ ఆర్డర్‌లో కుప్పకూలింది. 4వ ఆర్డర్‌లో షాన్ మార్ష్ 36 బంతుల్లో 3 సిక్సర్లు, 4 ఫోర్లతో 59 పరుగులు చేసినా, మిగతా బ్యాట్స్‌మెన్‌లకు మద్దతు లభించలేదు. చివరకు మెల్‌బోర్న్ రెనిగేడ్స్ జట్టు 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 149 పరుగులు మాత్రమే చేయగలిగింది. దీంతో పెర్త్ స్కాచర్స్ 13 పరుగుల తేడాతో విజయం సాధించింది.

పెర్త్ స్కాచర్స్ ప్లేయింగ్ %ఠ×%: కూపర్ కొన్నోలీ, జాచ్ క్రాలే, ఆరోన్ హార్డీ (కెప్టెన్), జోష్ ఇంగ్లిస్ (వికెట్ కీపర్), లారీ ఎవాన్స్, నిక్ హాబ్సన్, అష్టన్ అగర్, జే రిచర్డ్‌సన్, ఆంధ్రూ టై, జాసన్ బెహ్రెన్‌డార్ఫ్, లాన్స్ మోరిస్.
మెల్బోర్న్ రెనెగేడ్స్ ప్లేయింగ్ %ఠ×%: జో క్లార్క్, క్వింటన్ డి కాక్ (వికెట్ కీపర్), జేక్ ఫ్రేజర్-మెక్‌గర్క్, నిక్ మాడిన్సన్ (కెప్టెన్), షాన్ మార్ష్, జోనాథన్ వెల్స్, విల్ సదర్లాండ్, టామ్ రోజర్స్, కేన్ రిచర్డ్‌సన్, ఆడమ్ జంపా, ముజీబ్ రెహమాన్.

## పాపం బాబర్.. కమిన్స్ దెబ్బకు ఫ్యూజ్‌లు ఔట్! వీడియో వైరల



మెల్‌బోర్న్ వేదికగా పాకిస్తాన్‌తో జరుగుతున్న బ్యాక్సింగ్ డే టెస్టులో ఆస్ట్రేలియా పట్టు బిగిస్తోంది. తొలి ఇన్నింగ్స్‌లో 318 పరుగులకు ఆలౌటైన ఆసీస్..అనంతరం బౌలింగ్‌లో కూడా అదరగొడుతుంది. ఆసీస్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ నిప్పులు చెరుగుతున్నాడు. ఇప్పటివరకు 12 ఓవర్లు వేసిన కమ్మిన్స్ 3 వికెట్లు పడగొట్టాడు. అతడితో పాటు లయోన్ రెండు, హాజిల్ వుడ్ ఒక్క వికెట్ సాధించారు. దీంతో పాకిస్తాన్ తమ మొదటి ఇన్నింగ్స్‌లో 172 పరుగులకే 6 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది.

బాబర్ ఆజంకు ఫ్యూజ్‌లు ఔట్.. పాకిస్తాన్ మాజీ కెప్టెన్, స్టార్ ఆటగాడు బాబర్ ఆజం మరోసారి తీవ్ర నిరాశపరిచాడు. తొలి ఇన్నింగ్స్‌లో కేవలం సింగిల్ డిజిట్ స్కోర్‌కే బాబర్ పెవిలియన్‌కు చేరాడు. బాబర్‌ను ఓ అద్భుతమైన బంతితో కమిన్స్ క్లీన్ బౌల్డ్ చేశాడు. పాక్ ఇన్నింగ్స్ 37 ఓవర్‌లో మూడో బంతిని కమిన్స్ అద్భుతమైన ఔట్‌స్వింగర్‌గా సంధించాడు.





# 12నే గుంటూరు కారం రిలీజ్

**కొత్త పోస్టర్‌తో క్లారిటీ ఇచ్చిన యూనిట్**

సూపర్ స్టార్ మహేష్ బాబు, త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషనలో అతడు, ఖలేజా చిత్రాల తర్వాత ముచ్చటగా తెరకెక్కుతున్న మూడవ చిత్రం గుంటూరుకారం. సినిమా మొదలైన దగ్గరి నుంచి నిత్యం వార్తల్లో నిలుస్తూ వస్తున్న ఈ సినిమా నుంచి తాజాగా పోస్టర్స్ విడుదల చేసి సినిమాపై అంచనాలను మరింతగా పెంచేశారు. ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తున్నఈ సినిమాను త్రివిక్రమ్ సొంత బ్యానర్ హారిక హాసిని క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తోంది. శ్రీలిల, మీనాక్షి చౌదరి కథానాయికలుగా, రమ్యకృష్ణ, ప్రకాష్ రాజ్, బ్రహ్మానందం, హైపర్ ఆది, సునీల్ కీలక పాత్రల్లో నటిస్తుండగా తమన్ సంగీతం అందిస్తున్నాడు.

ఈ చిత్రం నుంచి ఇటీవల విడుదల చేసిన రెండో పాట ఏం బాగోలేదంటూ ఫ్యాన్స్ సోషల్ మీడియా వేదికగా రెచ్చిపోవడంతో ఈ పాటకు లిరిక్స్ అందించిన రామజోగయ్య శాస్త్రి వంటి వారు సామాజిక మాధ్యమం ఎక్స్‌కు గుడ్‌బై చెప్పాల్సి వచ్చింది. అదేవిధంగా ఈ విషయంలో నిర్మాత చేసిన ఓ ట్వీట్ తీవ్ర వివాదానికి దారి తీయగా అఖరుకు మహేశ్‌బాబు ఎంట్రీ అయి యూనిట్‌పై ఆసహనం వ్యక్తం చేసినట్టు వార్తలు వచ్చాయి. అయితే ఇప్పుడు ఆ వార్తలన్నింటికీ ఫుల్‌స్టాప్ పెడుతూ చిత్ర యూనిట్ రెండు రోజుల క్రితం శ్రీలీలతో కలిసి మహేశ్ మాస్ డ్యాన్స్ పాటకు సంబంధించిన ఫొటో విడుదల చేయగా మంచి రెస్పాన్స్ వచ్చింది. అప్పటి వరకు సినిమాపై వస్తున్న నెగిటివిటీని తగ్గించింది. తాజాగా బుధవారం ఉదయం గుంటూరు కారం సినిమా నుంచి మహేశ్‌బాబు స్టైలిష్ లుక్స్ పోస్టర్స్‌ని విడుదల చేసి జనవరి 12న వస్తున్నాం అంటూ ప్రకటించారు. తాజాగా విడుదల చేసిన పోస్టర్స్‌తో సినిమాపై హైప్ పెంచుతూనే అభిమానుల్లో క్రేజ్ తీసుకు వచ్చే ప్రయత్నం చేశారు. అంతేగాక ఈ లుక్స్ విడుదల చేయడం ద్వారా సినిమా ప్రమోషన్స్ మొదలు పెట్టినట్టు తెలుస్తుంది.




# ఈగిల్‌తో కొత్త రవితేజను చూస్తారు

రవితేజ, శ్రీలీల జంటగా నటించిన 'ధమాకా' చిత్రం విడుదలై ఏడాది పూర్తయింది. నక్కిన త్రినాథరావు దర్శకత్వంలో టీజీ విశ్వప్రసాద్ నిర్మించారు. అలాగే తన పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై రవితేజ హీరోగా ఆయన నిర్మించిన 'ఈగల్' చిత్రం సంక్రాంతి సందర్భంగా జనవరి 13న విడుదల కానుంది. ఈ సందర్భంగా రవితేజ 'ఈగల్' సినిమా గురించి మాట్లాడుతూ 'కార్తీక్‌ను ఛాయాగ్రాహకుడిగా చూశాం. ఈ సినిమాతో దర్శకుడిగా చూస్తాం. ఇందులో కొత్త రవితేజ కనిపిస్తాడు. అలాగే హీరోయిన్ కావ్యా థాపర్ కూడా. దేవ్ జాంద్ చాలా మంచి సంగీతం ఇచ్చాడు. తను గొప్ప స్థాయికి వెళ్లాలని కోరుకుంటున్నా. విశ్వప్రసాద్‌గారితో ప్రయాణం కొనసాగుతుంది' అన్నారు రవితేజ. 'ఈ ఏడాది రెండు వైవిధ్యమైన చిత్రాలు చేశాను. ఒకటి 'ధమాకా', మరొకటి 'ఈగల్'. రెండింటిలో ఒకరే హీరో అయినా ఇద్దరు భిన్నమైన నటులతో పని చేసినట్లు అనిపించింది. 'ధమాకా' నాకు డిఫరెంట్ ఫిల్మ్. దానికి భిన్నమైన చిత్రం 'ఈగల్'. ఈ అవకాశం ఇచ్చిన రవితేజగారికి, నిర్మాతలు విశ్వప్రసాద్, వివేక్‌గార్లకు కృతజ్ఞతలు' అని చెప్పారు దర్శకుడు కార్తిక్ ఘట్టమనేని. 'గత ఏడాదిని బ్లాక్ బస్టర్‌తో ఎండ్ చేశాం. కొత్త సంవత్సరాన్ని మరో బ్లాక్ బస్టర్‌తో మొదలుపెడతాం. 'ఈగల్' మంచి ఎంటర్‌టైనర్. రవితేజగారి బిగ్ మాస్ అవతార్‌తో చాలా అద్భుతంగా ఉంటుంది' అన్నారు విశ్వప్రసాద్.



# బార్బీ లాల్‌గా కాజల్

ముంబై నుంచి వచ్చి తెలుగులో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్న భామల్లో టాప్‌లో ఉంటుంది కాజల్ అగర్వాల్. తెలుగు, తమిళం, హిందీ భాషల్లో లీడింగ్ హీరోలతో సినిమాలు చేస్తూ వన్ ఆఫ్ ది టాప్ హీరోయిన్‌గా తనకంటూ స్పెషల్ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. పక్కా ప్రొఫెషనల్‌గా ఉండే ఈ భామ సెకండ్ ఇన్నింగ్స్‌లో కూడా ఏ మాత్రం తగ్గదేలే అంటోంది. ఇటీవలే స్లీవ్ లెస్ టాప్‌లో సంప్రదాయ చీరకట్టులో ధగ ధగ మెరుస్తున్న స్టిల్స్ టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తున్నాయి. తాజాగా ఈ కలువ కండ్ల సుందరి బార్బీ డాళ్‌గా మారిపోయింది. గ్రే షార్ట్, బ్లూ టాప్‌లో హొయలుపోతూ కెమెరాకు స్టన్నింగ్ ఫోజులిచ్చింది. కాజల్ అగర్వాల్ ఈజ్ బ్యాక్ అన్నట్టుగా ఉన్న తాజా స్టిల్స్ నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి. 2023లో భగవంత్ కేసరి సినిమాతో సూపర్ హిట్‌ను ఖాతాలో వేసుకుంది కాజల్. ఈ భామ ప్రస్తుతం శంకర్-కమల్ హాసన్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ ఇండియన్ 2లో ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది.

ఈ బ్యూటీ మరోవైపు హిందీలో ఉమ, తెలుగులో సత్యభామ సినిమాల్లో నటిస్తోంది. మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ ఇండియన్ 2లో తన పాత్రకు సంబంధించిన షూటింగ్ పూర్తయిందని, సత్యభామ కోసం లేట్‌నైట్ షూట్స్‌కు వెళు_న్నానని ఇటీవలే చిట్‌చాట్‌లో చెప్పిన విషయం తెలిసిందే.

# ఫిబ్రవరి 2న బ్యాండ్ మేళం



సుహాస్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'అంబాజీపేట మ్యారేజి బ్యాండు' కు రిలీజ్ డేట్ ఫిక్సయింది. ఈ సినిమాలో మ్యారేజ్ బ్యాండ్ లీడర్ మల్లి క్యారెక్టర్‌లో సుహాస్ కనిపించనున్నారు. 'అంబాజీపేట మ్యారేజి బ్యాండు' చిత్రాన్ని జీఏ2 పిక్చర్స్, దర్శకుడు వెంకటేష్ మహా బ్యానర్ మహాయన మోషన్ పిక్చర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఈ సినిమా దుశ్యంత్ కటికినేని దర్శకత్వంలో తెరకెక్కుతోంది. కామెడీ డ్రామా నేపథ్యంలో రూపుదిద్దుకుంటోన్న ఈ 'అంబాజీపేట మ్యారేజి బ్యాండు' సినిమా విడుదల తేదీని తాజాగా మేకర్స్ అనౌన్స్ చేశారు. ఈ సినిమాను ఫిబ్రవరి 2న గ్రాండ్‌గా థియేటర్స్ ద్వారా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నట్లు తెలుపుతూ ఓ ఆసక్తికరమైన పిక్‌ని మేకర్స్ వదిలారు. ఈ పిక్‌లో గుండుతో ఉన్న సుహాస్.. అద్దం ముందు నిలబడినట్లుగా చూపించారు. అయితే అద్దంలో మాత్రం జుట్టుతో ఉన్నట్లుగా కనిపిస్తుండటం చూస్తుంటే.. ఇదే సినిమాకు కీ పాయింట్ అనేది అర్థమవుతోంది. వైవిధ్యమైన కథా కథనాలతో తెరకెక్కిన ఈ 'అంబాజీపేట మ్యారేజి బ్యాండు' సినిమా థియేటర్స్‌లో ఆడియెన్స్‌కు యూనిక్ ఎక్స్‌పీరియన్స్‌ని ఇస్తుందని చిత్రబృందం ఆశిస్తోంది.–

# ఎస్..ఉగ్రం కథనే సలార్‌గా మలిచా

## దర్శకుడు ప్రశాంత్ నీల్ వెల్లడి

సలార్ కథ విషయంలో క్లారిటీ ఇచ్చారు దర్శకుడు ప్రశాంత్ నీల్. చాలా రోజులుగా ఆడియన్స్‌ను కన్‌ఫ్యూజ్ చేస్తున్న విషయంపై కుండబద్దలు కొట్టేశారు. సలార్ సినిమా ఎనౌన్స్ చేసిన దగ్గర నుంచి ఆ మూవీ ప్రశాంత్ నీల్ తొలి చిత్రం ఉగ్రంకు రీమేక్ అన్న టాక్ మొదలైంది. షూటింగ్ సమయంలో ఈ విషయం మీద ఎన్ని వార్తలు వచ్చినా చిత్రయూనిట్ స్పందించలేదు. గత కొద్ది రోజులుగా కొంత మంది రీమేకే అని, మరి కొంత మంది రీమేక్ కాదని కన్ఫ్యూజ్ చేస్తూ వచ్చారు.,÷నైల్‌గా రిలీజ్‌కు కొద్ది గంటల ముందు అసలు విషయం రివీల్ చేశారు దర్శకుడు ప్రశాంత్ నీల్. సలార్ సినిమా ఎనౌన్స్ చేసిన దగ్గర నుంచి ఆ మూవీ ప్రశాంత్ నీల్ తొలి చిత్రం ఉగ్రంకు రీమేక్ అన్న టాక్ మొదలైంది. షూటింగ్ సమయంలో ఈ విషయం మీద ఎన్ని వార్తలు వచ్చినా చిత్రయూనిట్ స్పందించలేదు. గత కొద్ది రోజులుగా కొంత మంది రీమేకే అని, మరి కొంత మంది రీమేక్ కాదని కన్ఫ్యూజ్ చేస్తూ వచ్చారు. ఫైనల్‌గా రిలీజ్‌కు కొద్ది గంటల ముందు అసలు విషయం రివీల్ చేశారు దర్శకుడు ప్రశాంత్ నీల్. ఎస్... ఉగ్రం కథ, సలార్ కథ ఒకటే అంటూ అసలు విషయం బయట పెట్టారు ప్రశాంత్ నీల్. కానీ మేకింగ్, టేకింగ్, టెక్నికల్ వాల్యూస్ ఇలా ప్రతీ దాంట్లో ఉగ్రంకు సలార్‌కు చాలా డిఫరెన్స్ ఉంటుందని చెప్పారు. జస్ట్ ఆ కథలో సోల్ మాత్రమే తీసుకొని ప్రభాస్, పృథ్వీరాజ్ సుకుమారన్‌ల స్థాయికి తగ్గట్టుగా కొత్త ట్రీట్మెంట్‌తో సలార్‌ను రూపొందిం చానని



చెప్పారు. ఎన్నో కథలు సిద్ధంగా ఉన్న సలార్‌కు ఉగ్రం కథనే ఎంచుకోవాడానికి రీజన్ ఏంటో కూడా చెప్పారు ప్రశాంత్ నీల్. ఉగ్రం ఆయన తొలి సినిమా, అలాగే ఆ సినిమా విషయంలో ఎన్నో ఇబ్బందులు ఫేస్ చేశారు ప్రశాంత్ నీల్. ఆ సినిమా మేకింగ్ కోసం నాలుగేళ్లు కష్టపడ్డారు. రిలీజ్ విషయంలోనూ సమస్యలు ఎదురయ్యాయి. రిలీజ్ తరువాత సినిమాకు పాజిటివ్ టాక్ వచ్చినా.. పైరసీ కారణంగా సినిమా అనుకున్న స్థాయిలో పెర్ఫామ్ చేయలేదు. అందుకే మరోసారి ఆ కథ సత్తా ఏంటో చూపించాలన్న ఉద్దేశంతో అదే పాయింట్‌తో సలార్‌ను రూపొందించానని చెప్పారు.

